తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి - 04 సంచిక - 271హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం 30 అక్టోబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 16 వెల రూ. 6/-



## సీఎంతో కపిల్ దేవ్ భేటీ.. గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుపై చర్చ!

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా చైర్మన్ కపిల్ దేవ్ ఉండవల్లిలో సీఎం చంద్రబాబును ఆయన నివాసంలో మంగళవారం కలిశారు. కపిల్ దేవ్ కి సీఎం చంద్రబాబు సాదర స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ భేటీ సందర్భంగా రాష్ట్రంలో గోల్ఫ్ కోర్స్ క్లబ్ ఏర్పాటుపై పలు అంశాలు చర్చలు జరిపారు. వివరాలు 2లో



### సీఎం రేవంత్ రెడ్డి
# సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉనికి లేకుండా చేయడమే నా టార్గెట్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ తోనే కేసీఆర్ ను మర్చిపోయేలా చేశామని, ఇక హరీశ్ రావును వాడి కేటీఆర్ ను రాజకీయంగా లేకుండా చేస్తామని అన్నారు. మంగళవారం హైదరాబాద్ లో మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి.. 2లో



## నిత్యం అబద్దాలు ఆడే వారి నోటీసులకు విలువెక్కడ కెటిఆర్ లీగల్ నోటీస్ కు :బండి కౌంటర్

-ఆయన ఆరోపణలన్నీ అవాస్తవాలే
నేనే ఆయనపై లీగల్ యాక్షన్ కు సిద్ధమవుతున్నా
బిఆర్ఎస్ లో కెటిఆర్, హరీష్ మధ్య లడాయి
తెలంగాణలో రేవంత్,కెటిఆర్, హరీష్ ప్రభుత్వమే ఉంది
ఈ రెండు పార్టీలు నాటకాలాడుతున్నాయి
సంక్షేమాన్ని గాలికొదిలి ఆందోళనంటూ రాజకీయం చేస్తుృున్నాయి... వివరాలు 2లో



### అక్రమ కేసులు నమోదు పైనే
## కాంగ్రెస్ కు మోజు : కెటిఆర్

హైదరాబాద్ : కాంగ్రెస్, బీజేపీ మధ్య క్విడ్ ప్రోకో ఉందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ . మంత్రి పొంగులేటిపై ఈడీ దాడులు చేసి నెల రోజులు కావస్తోందని, ఈడీ దాడులపై బీజేపీ, కాంగ్రెస్ నుంచి ఒక్క మాట కూడా ఎందుకు లేదని ప్రశ్నించారు. 2లో



### ప్రయివేటు రంగంలో
# తొలి సైనిక విమాన ప్లాంట్

వదోదరలో ప్రారంభించిన మోడీ, శాంచెజ్

వడోదర : మిలిటరీ విమానాల తయారీకి సంబంధించిన టాటా ఎయిర్‌క్రాఫ్ట్ కాంప్లెక్స్‌ను సోమవారం వడోదరలో ప్రధాని నరేంద్ర మోడీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ సంయుక్తంగా ప్రారంభించారు. వివరాలు 2లో



## పకడ్బందీగా కుటుంబ సర్వేచేపట్టాలి

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇంటింటి కుటుంబ సర్వేపై మంగళవారం ఆయన మధిర తహసీల్దార్ కార్యాలయం నుంచి సీఎస్ శాంతికుమారి, ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. 2లో



### బాల్య వివాహాలను
# అరికట్టాలి

దేశంలో బాల్య వివాహాలను అరికట్టడానికి చేస్తున్న ప్రయత్నాలు నేటికీ ఫలించడం లేదు. బాల్య వివాహాల నిరోధ చట్టం ఉన్నా, వాటిని అరికట్టేందుకు ఎన్ని విధానాలు రూపొందించినా, సామాజిక అవగాహనా కార్యక్రమాలు చేపట్టినా ఫలితం లేదంటే ఇది ముమ్మాటికీ పాలకుల నిర్లక్ష్యమే. 2లో

## ఇంటిలో పేలిన టపాసులు : దంపతులు మృతి

హైదరాబాద్: యాకుత్‌పురాలోని ఓ ఇంట్లో నిల్వ ఉంచిన బాణసంచాకు మంటలు అంటుకోవడంతో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. 2లో



## సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉనికి లేకుండా చేయడమే నా టార్గెట్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ తోనే కేసీఆర్ ను మర్చిపోయేలా చేశామని, ఇక హరీశ్ రావును వాడి కేటీఆర్ ను రాజకీయంగా లేకుండా చేస్తామని అన్నారు. మంగళవారం హైదరాబాద్ లో మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి.. బావ బామ్మర్దులను ఎలా డీల్ చేయాలో మాకు తెలుసని, పోలీసులను పెట్టి నిర్బంధించొచ్చు కానీ అది నా విధానం కాదని ఎలా ప్లాన్ చేయాలో అలా చేస్తామన్నారు. కేసీఆర్ రాజకీయం ఏడాదిలో ముగుస్తుందన్నారు. కేసీఆర్ అనేది ఎక్స్ పైరీ మెడిసిన్ అని బావతో బావమరిది రాజకీయం ముగుస్తుందన్నారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ జరుగుతోందని, విచారణ విషయంలో కక్ష సాధింపు ఉండదన్నారు. దర్యాప్తు సంస్థల నివేదికల ఆధారంగానే చర్యలు ఉంటాయని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కీలక ముందడుగు పడిందని ప్రభాకర్ రావు, శ్రవణ్ పాస్ పోర్టులు రద్దు చేశామని, త్వరలోనే వాళ్లు అరెస్టు అవుతారన్నారు. రాజకీయంగా నష్టం జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజలకు చేయాలనుకున్న మేలు చేసి తీరుతామన్నారు. ముఖ్యమంత్రి అవ్వాలనుకున్న నా కల నెరవేరింది. సీఎం పోస్టు కంటే పెద్ద కలలు నాకు వేరే ఏమీ లేవన్నారు.

దీపావళి పండగ అంటే చిచ్చు బుడ్లను చూస్తాం కానీ.. కేటీఆర్ బామ్మర్ది ఫామ్ హౌస్ లో సారా బుడ్లను చూడాల్సి వస్తోందన్నారు. రాజ్ పాకాల ఇంట్లో క్యాసినో కాయిన్స్ దొరికాయని అలాంటప్పుడు దాన్ని దీపావళి పార్టీ అని ఎలా అంటారన్నారు. మూసీ విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని ముందుకే సాగుతామన్నారు. నిర్ణయం తీసుకునే ముందు వెయ్యిసార్లు ఆలోచిస్తామని నిర్ణయం తీసుకున్నాక వెనక్కి తగ్గేది లేదన్నారు. నవంబర్ 1న మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు పనులు ప్రారంభం అవుతాయని వెల్లడించారు.

### నిత్యం అబద్దాలు ఆడే వారి నోటీసులకు

# విలువెక్కడ కెటిఆర్ లీగల్ నోటీస్ కు బండి కౌంటర్

-మొదటి పేజి తరువాయి

**-ఆయన ఆరోపణలన్నీ అవాస్తవాలే**
**నేనే ఆయనపై లీగల్ యాక్షన్ కు సిద్ధమవుతున్నా**
**బిఆర్ఎస్ లో కెటిఆర్, హరీష్ మధ్య లడాయి**
**తెలంగాణలో రేవంత్,కెటిఆర్, హరీష్ ప్రభుత్వమే ఉంది**
**ఈ రెండు పార్టీలు నాటకాలాడుతున్నాయి**
**సంక్షేమాన్ని గాలికొదిలి ఆందోళనంటూ రాజకీయం చేస్తున్నాయి**

విశాఖపట్నం : ఫోన్‌ట్యాపింగ్, మాదకద్రవ్యాల వ్యవహారాలలో తనపై నిరాధార ఆరోపణలు చేశారని , దీనిపై కేంద్రమంత్రి బండి సంజయ్ . వారంలోపు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని కెటిఆర్ ఆయనకు లీగల్ నోటీస్ పంపారు.. దీనిపై బండి స్పందిస్తూ, నిత్యం అబద్దాలు చెప్పే వాళ్లు ఇచ్చే నోటీసులకు విలువ ఏముంటుందని అన్నారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, లీగల్ నోటీసుల్లో కేటీఆర్ చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవి, అవాస్తవమని పేర్కొన్నారు. దురుద్దేశపూర్వకంగానే తనకు లీగల్ నోటీసులు ఇచ్చారని తెలిపారు. తనపై కెటిఆర్ చేసిన వ్యాఖ్యాలపై తాను కూడా త్వరలోనే ఆయనకు నోటీస్ పంపుతాననని అన్నారు..

**బిఆర్ఎస్ లో కెటిఆర్ , హరీష్ ల మధ్య లడాయి**

బీఆర్ఎస్ పార్టీ లో కేటీఆర్, హరీశ్ రావు మధ్య పంచాయతీ నడుస్తోందంటూ సంచలన ఆరోపణలు చేశారు బండి సంజయ్. ఇక రాష్ట్రంలో ఆర్.కే.హెచ్ (రేవంత్, కేటీఆర్, హరీష్‌రావు) ప్రభుత్వం నడుస్తోందని కామెంట్ చేశారు. బిఆర్ ఎస్ ను రేవంత్ రెడ్డి కాపాడుతున్నారంటూ ఆరోపించారు.. రెండు పార్టీలు కూడబలుక్కుని ఆందోళలను అంటూ సంక్షేమ పథకాలను అటకెక్కిస్తున్నారంటూ ఫైర్ అయ్యారు.కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల మందు దందాలో దొరికితే బీఆర్ఎస్ నేతలు ధర్నాలు చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు చేసింది కాక.. ఆ తప్పును కప్పిపుచ్చుకునేందుకు దొంగ నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. అసలు కేసీఆర్ లేకపోతే.. కేటీఆర్ ను ఎవరూ పట్టించుకోరని అన్నారు.

**మూసి పునరుజ్జీవానికి అనుకూలమే కానీ..**

తాము మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని.. పేదలను ఇబ్బందులకు గురి చేస్తే మాత్రం ఊరుకోబోమని వార్నింగ్ ఇచ్చారు బండి సంజయ్. పేదలు జోలికి వస్తే ఊరుకోబోమని కాంగ్రెస్ సర్కార్ ను హెచ్చరించారు.

# ప్రయివేటు రంగంలో తొలి సైనిక విమాన ప్లాంట్

-మొదటి పేజి తరువాయి

**- వదోదరలో ప్రారంభించిన మోడీ, శాంచెజ్**

వడోదర : మిలిటరీ విమానాల తయారీకి సంబంధించిన టాటా ఎయిర్‌క్రాఫ్ట్ కాంప్లెక్స్‌ను సోమవారం వడోదరలో ప్రధాని నరేంద్ర మోడీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ సంయుక్తంగా ప్రారంభించారు. సి295 విమానాన్ని ఇక్కడ రూపొందించ నున్నారు. భారతదేశంలోనే మొట్టమొదటి మిలటరీ విమానాలను తయారుచేసే ప్రయివేటు ప్లాంట్ ఇది. భారత్, స్పెయిన్ మధ్య భాగస్వామ్యం కొత్త దిశలో సాగుతోందని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుతో రెండు దేశాల మధ్య సంబంధాలు బలోపేతమవడమే కాకుండా 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' మిషన్ వూపందుకుంటుందని పేర్కొన్నారు. ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఇరువురు నేతలు సందర్శించారు. నూతన భారతదేశంలో నూతన పని సంస్కృతిని ఈ ఫ్యాక్టరీ ప్రతిబింబిస్తోందని మోడీ వ్యాఖ్యానించారు. ఏ ప్రాజెక్టు సంబంధించినదైనా ఆలోచన నుండి అమలు వరకు భారత్ ఎంత వేగంతో పనిచేస్తుందో ఈ ఫ్యాక్టరీలో చూడవచ్చని అన్నారు. 2022 అక్టోబరులో ఈ ప్లాంట్‌కు పునాది వేశారు. ప్రాజెక్టుల విషయంలో అనవసరమైన జాప్యాలను పూర్తిగా నిర్మూలించడంపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. భారత్‌లో ఇంత పెద్ద ఎత్తున రక్షణ తయారీ జరుగుతుందని దశాబ్ద కాలం క్రితం ఊహించను కూడా ఊహించలేదన్నారు. టాటా ఎయిర్‌బస్ ఫ్యాక్టరీ వల్ల వేలాది ఉద్యోగాలు కొత్తగా వస్తాయన్నారు. 18వేల విమాన భాగాల దేశీయ తయారీకి ఈ ఫ్యాక్టరీ తోడ్పాటునందిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా చిన్న, మధ్య తరహా సంస్థలకు అపారంగా అవకాశాలు అందుతాయన్నారు. ప్రపంచంలోనే ప్రదాన విమాన కంపెనీలకు అవస రమైన విడి భాగాల ప్రధాన సరఫరాదారుల్లో భారత్ కూడా వుందన్నారు. ఎయిర్‌బస్ సి29 ఒక మోస్తరు రవాణా విమానం. దీన్ని తొలుత స్పెయిన్ ఏరోస్పేస్ కంపెనీ సిఎఎస్‌ఎ డిజైన్ చేసి నిర్మించింది. ప్రస్తుతం యురోపియన్ దేశాల ఎయిర్‌బస్ డిఫెన్స్ అండ్ స్పేస్ డివిజన్‌లో భాగంగా వుంది. ఈ విమానాలను వైద్య పరమైన తరలింపులకు, విపత్తు సమయాల్లో, సముద్ర జలాల్లో గస్తీకి ఉపయోగిస్తారు.

భారత్ పర్యటనలో స్పెయిన్ ప్రధాని

స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ భారత్ పర్యటనలో భాగంగా సోమవారం తెల్లవారుజామున వడోదర నగరానికి చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీతో కలిసి సోమవారం ఉదయం రోడ్‌షోలో పాల్గొన్నారు.

# పకడ్బందీగా కుటుంబ సర్వేచేపట్టాలి

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుం బ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇంటిం టి కుటుంబ సర్వేపై మంగళవారం ఆయన మధిర తహసీల్దార్ కార్యాలయం నుంచి సీఎస్ శాంతికుమారి, ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

పకడ్బందీగా కుటుంబ సర్వేచేపట్టాలి

సర్వేతో ఆర్థిక, విద్య, ఉపాధి అవకాశాలు

కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

భువనగిరి కలెక్టరేట్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుం బ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇంటిం టి కుటుంబ సర్వేపై మంగళవారం ఆయన మధిర తహసీల్దార్ కార్యాలయం నుంచి సీఎస్ శాంతికుమారి, ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ విధి విధానాలను కేబినెట్ సమావేశాల్లో చర్చించి ఆమోదించామని, ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల వివరాలను సర్వే ద్వారా సేకరిస్తామని అన్నారు. అందుకు అవసరమైన ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లను గుర్తించి అవసరమైన శిక్షణ ఇచ్చి గ్రామం, మండలం, జిల్లాస్థాయి ప్రభుత్వాధికారులను ఎంపిక చేయాలని సూచించారు. సీఆర్పీ, గెస్ట్ టీచర్ల సేవలు వినియోగించుకోవచ్చునని సూచించారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ ఉండేలా చూడాలని చెప్పారు. సర్వే నిర్వహణకు ప్రతీ మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించాలన్నారు. సర్వే షెడ్యుల్ వివరాలు ప్రజలకు చేరేలా ప్రచారం నిర్వహించి, వచ్చే నెల 6వ తేదీ నుంచి సర్వే ప్రారంభించాలన్నారు. కాన్ఫరెన్స్‌లో



మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీఎస్ శాంతికుమారి, తదితరులు పాల్గొన్నారు.

**అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలి**

బలహీన వర్గాలు, అట్టడుగు పేద ప్రజలందరికీ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ ఎం.హనుమంతరావు అన్నారు. కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన మంగళవారం వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలపాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు గంగాధర్, జి.వీరారెడ్డి, జడ్పీ సీఈవో ఎన్.శోభారాణి, ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి, ఎల్.యశోద, డీఎఫ్‌వో పద్మజరాణి, జిల్లా రవాణా అధికారి సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి

దేశంలో బాల్య వివాహాలను అరికట్టడానికి చేస్తున్న ప్రయత్నాలు నేటికీ ఫలించడం లేదు. బాల్య వివాహాల నిరోధ చట్టం ఉన్నా, వాటిన అరికట్టేందుకు ఎన్ని విధానాలు రూపొందించినా, సామాజిక అవగాహనా కార్యక్రమాలు చేపట్టినా ఫలితం లేదంటే ఇది ముమ్మాటికీ పాలకుల నిర్లక్ష్యమే. ఎందుకంటే జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ 2023-24లో విడుదల చేసిన నివేదికను చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఈ ఏడాది దేశంలో దాదాపు పదకొండు లక్షల మంది మైనర్‌లకు వివాహాలు జరిపినట్టు నివేదిక తెలిపింది. ఈఏడాది ముగియడానికి మరో రెండు నెలల సమయం కూడా ఉన్నది. అంటే ఈ కాలంలో మరెన్ని వివాహాలు జరిగుంటాయో చెప్పనక్కర్లేదు! ఈ నేపథ్యంలో రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు బాల్య వివాహాలను నిరోధించేందుకు గాను సుప్రీంకోర్టు కొన్ని మార్గదర్శకాలను సూచిం చింది. ప్రతి జిల్లాకు బాల్య వివాహాల నిరోధక అధి కారి ఉండాలని, మైనర్ వివాహం జరగబోతుందన్న విషయం తెలిసినా, అనుమాన మొచ్చినా పోలీ సులు, అధికారులు, కలెక్టర్లు జోక్యం చేసుకో వాలని ఆదేశించింది. ముఖ్యంగా సామూ హిక వివాహాలు జరిగే శుభ దినాలలో, జ్యుడీషియల్ మేజిస్ట్రేట్లు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరింది.ఎవరైనా బాల్యవివాహాన్ని చేయడం, లేదా ప్రోత్సహించడం, నిరోధించకపోవడం, ఉన్నతాధికా రులకు సమాచారం ఇవ్వకపోవడం చేస్తే గనుక విచారణ ద్వారా చర్యలు చేపట్టాలని పేర్కొంది. అయితే ఇన్ని కఠినమైన నిబంధనలు, పర్యవేక్షించే అధికారులు ఉన్నప్పటికీ బాల్య వివాహాలు ఆగకపోవడం విచారించదగ్గ అంశం.ఇది కచ్చితం గా అధికార యంత్రాంగం పట్టించుకోక పోవడం వల్లేనని విమర్శలు కూడా వ్యక్తమవు తున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో మైనర్ వివాహాల రేటు అత్యధికంగా ఉందని నివేదిక ద్వారా తెలిసింది. ఇది బాల్య వివాహాల నిషేధ చట్టం- 2006 వైఫల్యాల్ని ఎత్తిచూపుతున్నది. దీనికి ప్రధానమైన కారణం, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక స్థోమత లేని తల్లిదం డ్రులు తమ కూతుళ్లను చదివించలేకవడం, ప్రాథ మిక విద్య తర్వాత స్కూల్ మాన్పించడం, ఉన్నత విద్యకు ఇతర ప్రాంతాలకు పంపేందుకు సుము ఖంగా లేకపోవడం, అలాగే ఆడపిల్లలకు బయట భద్రతలేని పరిస్థితులు ఉండటం బాల్య వివాహా లకు తోడవుతున్నాయి. ఈ నేపథ్యంలో బాల్య వివాహాల నిరోధక చట్టాన్ని మరింత పటిష్టం చేయాలని సుప్రీంకోర్టు చెప్పింది. కానీ దాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు మాత్రమే ఉంది. బాల్యవివాహాలు పెరుగుతున్న సందర్భంగా పార్లమెంటు సభ్యులు, ప్రభుత్వాలు బాల్య వివాహాల నిరోధక చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలి. అలాగే గ్రామీణ ప్రాంతాల నుంచి మొదలుకుని పట్టణాల వరకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను తీసుకెళ్లి బాల్య వివాహాలు ఎలాంటి నష్టాన్ని కలగజేస్తాయో వివరించగలగాలి.

## సీఎంతో కపిల్ దేవ్ భేటీ.. గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుపై చర్చ!

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ కపిల్ దేవ్ ఉండవల్లిలో సీఎం చంద్రబాబును ఆయన నివాసంలో మంగళవారం కలిశారు. కపిల్ దేవ్ కి సీఎం చంద్రబాబు సాదర స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ భేటీ సందర్భంగా రాష్ట్రంలో గోల్ఫ్ కోర్స్ క్లబ్ ఏర్పాటుపై పలు అంశాలు చర్చలు జరిపారు.

కపిల్ దేవ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో క్రికెట్, గోల్ఫ్ గేమ్స్ కు సంబంధించిన పలు అంశాలతో పాటు వాటి అభివృద్ధికి సంబంధించిన సూచనలపై చర్చించారు. వాటిపై సీఎం చంద్రబాబు కూడా సానుకూలంగా స్పందించారు. అమరావతిలో అంతర్జాతీయ గోల్ఫ్ కోర్స్ క్లబ్, అనంతపురం, వైజాగ్‌లలో ప్రీమియర్ గోల్ఫ్ కోర్స్ క్లబ్‌లను ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించి, ఆంధ్రప్రదేశ్ క్రీడా రంగాన్ని విస్తరించాలని అన్నారు.

విదేశాల్లో బాగా ప్రాచుర్యం పొందిన గోల్ఫ్ ఇప్పుడిప్పుడే మన దేశంలో ప్రాచుర్యం సంపాదించుకుంటుందని%౼%. క్రికెట్ తర్వాత అంత ఖరీదైన క్రీడ గోల్ఫ్ అని పేర్కొన్నారు. గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా చైర్మన్ కపిల్ దేవ్ త్వరలో ఐపీఎల్ తరహాలోనే%౼% గోల్ఫ్ ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించబోతున్నట్టు తెలిపారు. గోల్ఫ్ ప్రీమియర్ లీగ్‌లో ఏపీ నుంచి ఒక జట్టు ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపాడు.

## అక్రమ కేసులు నమోదు
## పైనే కాంగ్రెస్ కు మోజు : కెటిఆర్

హైదరాబాద్ %-% కాంగ్రెస్, బీజేపీ మధ్య క్విడ్ ప్రోకో ఉందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ . మంత్రి పొంగులేటిపై ఈడీ దాడులు చేసి నెల రోజులు కావస్తోందని, ఈడీ దాడులపై బీజేపీ, కాంగ్రెస్ నుంచి ఒక్క మాట కూడా ఎందుకు లేదని ప్రశ్నించారు. భారీగా డబ్బు దొరికినట్లు మీడియాలో వార్తలు వచ్చినా కేసు నమోదు చేయలేదని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్విట్ చేశారు.. దాడులు ముగిసిన వెంటనే హైదరాబాద్‌లో అదానీతో మంత్రి పొంగులేటి రహస్యంగా సమావేశమయ్యారని, బీజేపీ, కాంగ్రెస్ మధ్య క్విడ్ ప్రోకో కాక మరేమిటని కేటీఆర్ నిలదీశారు.

ఈ ప్రభుత్వానికి "అక్రమ కేసులపై ఉన్న మోజు %-% ఆరోగ్య శాఖపై లేకపాయే.. అడ్డగోలు సంపాదన పై మోజు-పెద్దాసుపత్రుల ఆలన పాలనపై లేకపాయే.., కుటిల రాజకీయాలపై ఉన్న మోజు %-% రోగుల కష్టాలపై లేకపాయే..బీ ముళ్ల కంచెలపై ఉన్న మోజు- ఆసుపత్రుల్లో మందుల కొరతపై లేకపాయే.., పోలీసు ఉద్యోగాలు ఊడపీకడంపై ఉన్న మోజు %-% ఆసుపత్రుల్లో సిబ్బంది కొరతపై లేకపాయే.., గుండె పట్టేస్తుంది ఆయాసంగా ఉందనివస్తే పక్కనున్న ప్రయివేట్ ఆసుపత్రికి పొమ్మన్నట్టే%౼% పైసలే ప్రామాణికమైన మీ పైసల పాలనలో అన్ని రంగాల్లో అవేదనలు, అవస్థలు, అన్యాయాలే" అంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శలు చేశారు.

## ఇంటిలో పేలిన టపాసులు : దంపతులు మృతి



హైదరాబాద్: యాకుత్‌పురాలోని ఓ ఇంట్లో నిల్వ ఉంచిన బాణసంచాకు మంటలు అంటుకోవడంతో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ దంపతులు ఉషారాణి, మోహన్‌లాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.

వారి 18 సంవత్సరాల కుమార్తె మలక్‌పేట్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.బాణసంచా దుకాణం నిర్వహిస్తున్న దంపతులు.. దుకాణం మూసి వేయగానే వాటిని ఇంట్లో నిల్వ ఉంచారు. ఇంట్లో పిండి వంటలు చేస్తున్న సమయంలో వాటికి నిప్పు అంటుకుని ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. .

## ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన..



అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:

కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో ని కిమ్స్ మల్టిస్పెషలిటీ ఆసుపత్రిలో కొత్తపల్లి వెంకట లక్ష్మీ – చంద్రయ్య మెమోరియల్ సర్విస్ సొసైటీ వ్యవస్థాపకులు మరియు బిజెపి కొమురం భీం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచితం కంటి పరీక్షలకు 27 మంది హాజరు కాగా వారిలో 14 మందికి శస్త్రచికిత్స అవసరమని ఈ సందర్భంగా కంటి పరీక్షలకు వచ్చిన వృద్దులను అధైర్య పడవద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్ లు చేపిస్తామని ఈ ఉచిత కంటి శిబిరం ప్రతి మంగళవారం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని ప్రజాలందురు సద్వినియోగ పర్చుకోగలరని అన్నారు ఈ కార్యక్రమంలో కొత్తపేట లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్..రతన్ గైన్ కోశాధికారి లయన్..రవికుమార్ వర్మ సమీర్ గుప్త ఆప్తమలజిస్ట్ వసి, గోపి పాల్గొన్నారు..

## హరిహర పుత్ర అయ్యప్ప క్షేత్రంలో మహా అన్నదానం



### - సౌందర్యహరి పారాయణ బృందం కోటి గౌరమ్మల పూజ

అక్షర విజేత మరిపెడ:-

మరిపెడ మండలంలోహరి హర పుత్ర అయ్యప్ప జన్మ దినోత్సవ ఉత్తరషాడ నక్షత్రం పురస్కరించుకుని ఆలయంలో స్వామి వారికి శ్రీ భ్రమరంభ మల్లికార్జున సహిత హరిహర అయ్యప్ప ఆలయ శాశ్వత ఛైర్మన్ జ్యోషిత్ మణికంఠ ఆధ్వర్యంలో గోలి పద్మా శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో స్వామి వారి మూలవిరాట్టుకు పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటి గౌరమ్మల్లో భాగంగా ప్రత్యేకంగా గౌరమ్మ లని తయారు చేసిన సౌందర్యలహరి పారాయణ బృందం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గోలి పద్మ, ఉల్లి అపర్ణ, బొల్లం నవత, ఎర్రమల్ల మానస, తల్లాడ ఉమా, చల్ల ఉషా, సుజాత, హరిత , కల్పన తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదరణ వితరణ జరిగింది.

## జర్నలిస్టుల రక్షణకు చట్టాన్ని తీసుకురావాలి..




### -కేంద్రాన్ని కోరిన ప్రెస్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా..

అక్షర విజేత నేలకొండపల్లి ( శివాజీ )

దేశంలో జర్నలిస్టుల భద్రత రక్షణ కోసం ఒక చట్టాన్ని తీసుకురావాలని కేంద్రాన్ని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) కోరింది. దేశంలో మీడియా సిబ్బంది అరెస్టులు తప్పుడు నిర్బంధాలు బెదిరింపు లపై ప్రెస్ కౌన్సిల్ సభ్యులు గుర్బీర్‌సింగ్ రూపొందించిన నివేదికను పీసీఐ ఆమోదించింది. అయితే కౌన్సిల్ చైర్‌పర్సన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి రంజన్ ప్రకాశ్ దేశారు నుంచి ఈ విషయంలో భిన్నాభిప్రాయం వ్యక్తమైనప్పటికీ నివేదికకు సమర్ధన లభించటం గమనార్హం. ఈ నివేదిక కేంద్రానికి ప్రధానంగా మూడు ప్రతిపాదనలను చేసింది.అందులో మొదటిది.. దేశంలో జర్నలిస్టుల రక్షణ భద్రత కోసం జాతీయ చట్టాన్ని ప్రకటించటం. అలాగే, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యాక్ట్‌కు మరిన్ని అధికారాలు కలిగించాలనీ, ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియాతో వ్యవహరించే విధానంపై పోలీసులకు అవగాహన కల్పించటం చట్టాన్ని అమలు పరిచే సంస్థల ప్రవర్తన నిబంధనలను క్రోడీకరించాలని నివేదిక పేర్కొన్నది..

## కూరగాయల మార్కెట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలి

అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని నూతన ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఎం సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సుబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్, ఎన్సిపి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి కు, తహసిల్దార్ కు మంగళవారం వినతి పత్రాలు అందజేశారు.

## విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయకపోతే

# టిఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుంది...





### -పెండింగ్ స్కాలర్షిప్, ఫీజ్ రియంబర్స్మెంట్లు వెంటనే విడుదల చేయాలి
### - ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో “ఫీజు దీక్ష
### - దీక్షకు మద్దతు తెలిపిన వందలాది మంది విద్యార్థులు,కళాశాల యాజమాన్యాలు, లెక్చరర్లు

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

సూర్యాపేట : పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్లు విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక 60 అడుగుల రోడ్డులో “ఫీజ్ “దీక్షను చేపట్టారు. ఈ దీక్షకు వందలాది మంది విద్యార్థులు, పలు కళాశాలల యాజమాన్యాలు, లెక్చరర్లు,విద్యార్థి,ప్రజా సంఘాల నాయకులుమద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థులకు అందజేయాల్సిన ఉపకార వేతనాలు వేలాది కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల చదువులతో చెలగాటమాడుతుందన్నారు. విద్యార్థులకు స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ మెస్ కాస్మోటిక్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేస్తానని గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ విద్యార్థులను విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. దీని ద్వారా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారన్నారు. విద్యార్థులను విద్యారంగాన్ని విస్మరించిన గత ప్రభుత్వాన్ని విద్యార్థి లోకం పాతాలోకానికి తోక్కిందని, అదే దారిలో పయస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ప్రభుత్వాన్ని గద్దె దించే అంతవరకు విద్యార్థి ఉద్యమాలు కొనసాగుతాయన్నారు. ప్రభుత్వ పెద్దలు రాజకీయాలకు ఇచ్చిన ప్రాధాన్యత విద్యార్థుల సంక్షేమానికి ఇవ్వడం లేదన్నారు. ఇంతవరకు తెలంగాణ రాష్ట్రంలో ఎక్సైజ్ మంత్రి ఉన్నాడు తప్ప విద్యాశాఖ కు మంత్రి లేరని ఎద్దేవా చేశారు. స్కాలర్షిప్ విడుదల కాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు కళాశాలల ను నడపలే మని చేతులెత్తేస్తున్నారని, దీని ద్వారా విద్యార్థులు రోడ్డుమీదికి వచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్లు విడుదల చేయాలని విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భానోత్ వినోద్ కుమార్, అక్కినపల్లి వినయ్, తాళ్ల వినయ్, పులుసు శ్రవణ్, సంతోష్, మీరజ్ మనోహర్ శివ గోపి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### పలువురు మద్దతు,సంఘీభావం

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఫీజు దీక్షకు సాయి త్రివేణి డిగ్రీ కళాశాల చైర్మన్ పెసర్ల జనార్ధన్, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల జిల్లా కార్యదర్శి మైలార్శెట్టి సైదారావు, స్పందన డిగ్రీ యాజమాన్యం సిబ్బంది తీకుల శ్రీనివాసరెడ్డి, ఆర్కె ఎల్ కె మేనేజింగ్ డైరెక్టర్ త్యాగరాజు, మహర్షి డిగ్రీ కళాశాల యాజమాన్యం నగేష్ రవికుమార్, సాయి గౌతమి యాజమాన్యం తీకుల సోమిరెడ్డి భగవాన్ రెడ్డి లక్ష్మయ్య, శ్రీ మేధా చైర్మన్ నాగేశ్వరరావు, సిద్ధార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్,డి.ఎస్.ఓ జిల్లా కార్యదర్శి భాషపంగ సునీల్, పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, పాటల గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఘాటైన విషవాయువుతో మీ బ్రతకలేం...??







### - సేవా కార్యక్రమాలు కాదు మా ప్రాణాలు ముఖ్యం
### - 15 రోజులకు ఒక్కసారి వాయువును వదులుతున్న ఫ్యాక్టరీ అధికారులు
### - మిర్చి పరిశ్రమ వద్ద ఆందోళన
### -వ్యర్థాల ఘాటుకు కదం తొక్కిన పట్టణవాసులు
### - ఫ్యాక్టరీ మూసివేయాలని నినాదాలు

అక్షర విజేత మరిపెడ:-

మరిపెడ మండలంలో విష వ్యర్థాల వాయువుతో మరిపెడ మున్సిపల్ పరిధిలో బహుజన గిరిజన ప్రజల ప్రాణాలను వారి ఆరోగ్యాలను ఇటుక బట్టీలు కారం మిల్లులు ఫెర్టిలైజర్ల ధన దాహానికి గత కొన్నేళ్లుగా తాకట్టు పెడుతున్న మేధావులు ప్రజల ప్రాణాలు తో చలగాటం ఆడుతున్నారు. కొంతమంది సొమ్ము చేసుకోవడమే ముఖ్యం అధికారం ఆర్థిక వలలో తుంగలో తొక్కుతున్న రాజకీయ నాయకులు ప్రశ్నించే వాళ్లపై కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారంటున్నారు. విష వాయువులతో వ్యవసాయం చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతన్నలు మా భూములు ఎవరికైనా అమ్మండి లేదా మమ్మల్ని చంపేయండి అంటూ ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు. మా వ్యవసాయ భూములు దగ్గరకి కూలికి రమ్మని అడుగుతే రాలేకపోతున్నారు ఈ విషవాయువుతో ప్రాణాలు గుప్పట్లో ఉంచుకొని వ్యవసాయం చేసుకుంటున్నామని అంటున్నారు. ఈ విషవాయువులతో మా ప్రాణాలు ముప్పు ఉందని పలుమార్లు విద్యా హెర్బల్ ముందు ధర్నాలు చేసిన అధికారులకు పలుమార్ల వినతి పత్రాలు అందజేసిన కూడా పట్టించుకోవడంలేదని బెబ్బేలు ఎత్తుతున్నారు.నిమ్మకు నేరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలను మభ్యపెడుతూ ఓపక్క సేవా కార్యక్రమాలు చేస్తూనే కుట్టు మిషన్లు పాఠశాలలో కంప్యూటర్లు లాప్టాప్ లు పంపిణీ చేస్తూ కొందరిని మభ్యపెడుతున్నారని ఎక్కడి నుంచి వచ్చి ఇక్కడ బ్రతికి ఇక్కడ జీవనం సాగిస్తూ పెత్తనం కొనసాగిస్తున్నారు. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగిన మేము మా భూములు ఆగం చేస్తున్నారని మా భూములు కొనేయండి లేదా మమ్మల్ని చంపేయండి అంటూ నినాదాలు చేస్తూ ఆదివారం రాత్రి 100 మందితో 8 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మిర్చి పరిశ్రమ వద్ద ఆందోళన చేస్తున్న పట్టణవాసులు నినాదాలతో ఫ్యాక్టరీ మూసేయాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మరిపెడ పోలీసులు అక్కడికి చేరుకొని వాళ్లని సర్దు చెప్పి ఈ ఘాటైన వాసనను మీయం తట్టుకోలేమంటూ మరిపెడ ఎస్ఐ సంతోష్ కి వివరణ ఇచ్చారు. ఈ ఘాటైన వాసనతో మేము బ్రతకలేమంటూ పలు తపాలలో మున్సిపల్ కమిషనర్ ఎమ్మార్వో కు కలెక్టర్ ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంతోష్ ఎస్ఐ ఫ్యాక్టరీలో ఉన్న స్టాపుని పిలిచి వెంటనే బయటికి వెళ్లాలని ఫ్యాక్టరీ అధికారులకు సూచనలు ఇచ్చారు వెంటనే ఫ్యాక్టరీలో ఉన్న స్టాప్ ని బయటికి వెలగొట్టి రాత్రి వేళలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు అడ్డుకున్నారు. మళ్లీ సోమవారం మధ్యాహ్నం ప్రాంతంలో పట్టణవాసులు ఆందోళన చేపట్టారు. ఫ్యాక్టరీ నడపొద్దు అంటూ నినాదాలు చేస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కారం మిల్లు నుంచి నిత్యం విడుదలవుతున్న విషవాయువుతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నామని అని స్థానికులు ఆరోపేదిస్తున్నారు. ఇంతకుముందు సాయంత్రం మాత్రమే కంపెనీ నుంచి విడుదలవుతున్న విష వ్యర్థాల ఘాటైన వాయువుతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతుండే కానీ ఈ మధ్యకాలంలో ఉదయం నుంచి విడుదలవుతున్న ఈ విషవాయువుతో తాము తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నామని అన్నారు. మరిపెడ పట్టణ రైతులు కూలి పనికి పోయేవారు ఈ విషవాయువు భరించలేక రైతులు కూలి పనికి ఫ్యాక్టరీ పక్కన వ్యవసాయ పనులు చేయలేక పోతున్నామని అన్నారు. పరిశ్రమ నుంచి వెలబడుతున్న రసాయన వాయువు వ్యర్థాలతో నీరు గాలి కలుషితమవుతుందంటూ నినాదాలు చేశారు. ఈ సమస్యలన్నీటిని మభ్య పెట్టడం కోసం కంపెనీ వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మరిపెడకు 3 లక్షల రూపాయల వ్యయంతో సభ వేదిక లక్ష రూపాయల విలువ గల కంప్యూటర్ సౌండ్ సిస్టం సామాగ్రి కుట్టుమిషన్లు లు అంటూ సేవా కార్యక్రమాల పేరుతో ఒకపక్క విషవాయువుతో మరిపెడ పట్టణ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని స్థానిక యువత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఫ్యాక్టరీ నుంచి వస్తున్న కాలుష్యాన్ని నియంత్రించడం గాని దానిని సీజ్ చేసి ఈ ప్రాంతాన్ని ఎప్పటిలాగానే ఉంచాలని కోరుకుంటున్నారు సరిహద్దు జిల్లాల్లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఉన్న మా గోడుని వినిపించుకోవడంలేదని ఆవేదన చెందారు. ఇప్పటికైనా మంత్రులు ఎమ్మెల్యే ఈ విషవాయువుని ఫ్యాక్టరీని మోపించే విధంగా చర్యలు తీసుకోవాలని లేనియెడల ఫ్యాక్టరీ మూసేసి దాకా ఆందోళనలు చేస్తూనే ఉంటామని ధీమా వ్యక్తం చేసిన మరిపెడ పట్టణవాసులు.

## నేలకొండపల్లిలో పోలీసువారి ఆధ్వర్యంలో

# ఘనంగా మెగా రక్తదాన శిబిరం





అక్షర విజేత నేలకొండపల్లి ( శివాజీ )

పోలీసు అమరవీరుల సంస్మారణ వారోత్సవాల ఖమ్మం రూరల్ పోలీస్ సబ్ డివిజన్ వారి ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండల మార్కెట్ యార్డులో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని ఖమ్మం కమిషనర్ సునీల్ దత్, అడిషనల్ డిజిపి ప్రసాద్ రావు, తిరుపతి రెడ్డి, సంజు,ముదిగోండ సిఐ మురళి, నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్,పాలేరు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు రేగూరి హనుమంతరావు,దోసపాటి శేఖర్,ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జ్రరిపోతుల అంజని,ఖమ్మం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ,నేలకొండపల్లి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధనావత్ సంతోష్,గట్టిగుండ్ల విజయ్ ,కోడి రెక్కలు వినోద్,బొమ్మగాని మధు,భూక్య బాలాజీ,సోమన సోమనబోయిన సాయి నవీన్,మహబూబ్ పాషా,బచ్చలకూరి ఉదయ్ సాయి,గడిపెల్లి నవీన్,బచ్చలకూరి వంశీ,బచ్చలకూరి వీరబాబు,చాలా మీసాల ఇంద్రజిత్తు,నరేష్,తేజ తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని అందజేసిన



### -మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్

### -కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్స్

అక్షర విజేత గద్వాల్ ప్రతినిధి

గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ తో పాటు కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా గద్వాల పట్టణంలోనీ పేద ప్రజలకు గతంలో డిప్ లక్కీ డిప్ ద్వారా కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వారికి కేటాయించాలని వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా గద్వాల పట్టణంలోని పలు పెండింగ్లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ కేశవ్ కోరారు.ఈ కార్యక్రమంలో :- కాంగ్రెస్ మరియు బిజెపి పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు గద్వాల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## గౌడ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం



### - గౌడ ఉద్యోగుల సమన్వయకర్త

### -లింగాల మహేష్ గౌడ్

అక్షర విజేత మరిపెడ:-

మరిపెడ మండలంలో అన్ని శాఖలలో పనిచేస్తున్న గౌడ ఉద్యోగులతో ఆత్మీయ సమ్మేళనం కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో సోమవారం రాత్రి నిర్వహించినట్లు గౌడ ఉద్యోగుల సమన్వయకర్త లింగాల మహేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడులు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ఈ సందర్భంగా కౌండిన్య పరపతి సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు కౌండిన్య పరపతి సంంఘం అధ్యక్షుడిగా దోమలు లింగయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శిగా రెడ్డిమల్ల శరత్ చంద్ర గౌడ్,కోశాధికారిగా గండి కర్ణాకర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్,బయగాని రామ్మోహన్ గౌడ్, రాయిపల్లి యాకయ్య గౌడ్, దోమల సత్య శ్రీనివాస్ గౌడ్,బొమ్మెర కేదారి గౌడ్, గుర్రం వెంకన్న గౌడ్,వంగి రవి గౌడ్,రజిత,స్వప్న,సుధా,సంతోషి,శైలజ,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ హక్ మృతి బాధాకరం ఎమ్మెల్యే బాలునాయక్...



అక్షరవిజేత, దేవరకొండ రూరల్

దేవరకొండ పట్టణానికి చెందిన మాజీ ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ అబ్దుల్ హక్ మరణం బాధాకరమని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ఆయన భౌతికాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ రహతలి, సిరాజ్ ఖాన్, వేణుధర్ రెడ్డి, యునుస్, నరసింహారెడ్డి, కిన్నెరా హరికృష్ణ, మారుపాక సురేశ్ గౌడ్, బాబు రామ్ నాయక్, ఉస్మాన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పౌరసరఫరాల శాఖ గోదాం తనిఖీ చేసిన ఎమ్మెల్యే...



అక్షరవిజేత, దేవరకొండ రూరల్

దేవరకొండ పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో ఉన్న పౌరసరఫరాల శాఖ గోదాం ఎమ్మెల్యే బాలునాయక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహారధాన్యాలు, పప్పు, దినుసులు, నిల్వ ఉంచే ప్రభుత్వ గోదామును అధికారులు నిత్యం పర్యవేక్షణ జరపాలని అన్నారు. అనంతరం గోదాం హమాలీ కూలీలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిరాజ్ ఖాన్, నరసింహారెడ్డి, వేణుధర్ రెడ్డి, సురేశ్ గౌడ్, హరికృష్ణ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## మహ్మద్ అబ్దుల్ హాఖ్ మృతి బాధాకరం.



### -నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్...

అక్షరవిజేత, దేవరకొండ రూరల్

దేవరకొండ పట్టణానికి చెందిన ఏపీజీవిబి బ్యాంక్ మాజీ మేనేజర్.. తెలంగాణ ఉద్యమ కారుడు మహ్మద్ అబ్దుల్ హాఖ్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో మహ్మద్ అబ్దుల్ హాఖ్ భౌతికాయనికి నివాళులర్పించారు. అనంతరం హాఖ్ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అబ్దుల్ హాఖ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మహ్మద్ జానీబాబా, మహ్మద్ ఇలియాస్ పటేల్, మహ్మద్ బాబా, సయ్యద్ హామీద్ మహ్మద్ జాఫర్, మహ్మద్ షఫీ,వాడిత్య బాలు, తదితరులు ఉన్నారు.

## దేవరకొండ రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరిస్తా ఎమ్మెల్యే బాలునాయక్..



అక్షరవిజేత, దేవరకొండ రూరల్

రేషన్ డీలర్లు ఎదురుకుంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే బాలునాయక్ దృష్టికి తీసుకురాగా వాటిని ప్రత్యక్షంగా పరిశీలన కోసం స్థానిక సివిల్ సప్లై గోదామును సందర్శించారు. గోదాం ఇంచార్జి, డీటీసీఎస్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డీలర్లకు పంపే బియ్యం తూకం వేయకుండా పంపుతున్నారని, షాపులకు పంపించే బియ్యం తూకం తక్కువగా వస్తున్నాయని, బస్తా 50కేజీలు ఉండడం లేదన్నారు.

## హైదరాబాద్ లోఇంటి వద్దకే ఆర్టీసీ లాజిస్టిక్ సేవలు

### - కార్గో లాజిస్టిక్స్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రామారావు

అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి




జగిత్యాల జిల్లా కేంద్రంలోని జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ఇంకా పలు కార్గో లాజిస్టిక్స్ కేంద్రాల నుండి హోమ్ డెలివరీ బుకింగ్ చేసుకున్న పార్సల్ లను ఇక నుండి హైదరాబాదులో ఇంటి వద్దకే చేర్చనున్నట్లు కరీంనగర్ రీజియన్ కార్గోలాజిస్టిక్స్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రామారావు ఒక ప్రకటనలో తెలిపినారు. హైదరాబాదులో 31 ప్రాంతాలలో ఈ హోమ్ డెలివరీ అవకాశాన్ని కల్పించడం జరిగింది. పార్సిల్ లను బుకింగ్ చేసుకునే కస్టమర్లు తప్పనిసరిగా పూర్తి చిరునామాతో పాటు పిన్ కోడ్ నెంబర్లు బుకింగ్ కేంద్రాల వద్ద తెలియజేయాలి.మీరు బుకింగ్ చేసుకున్న పార్సెలను వేగంగా భద్రంగా చేరవేయబడునని ఇట్టి అవకాశాన్ని జగిత్యాల జిల్లా పరిధిలోని ప్రజలు వినియోగించుకోవాలని తెలపడం జరిగింది అలాగే మరిన్ని వివరాలకై డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు జగిత్యాల- సురేష్ 7780250439 కోరుట్ల - రమేష్ 9154298572 మెట్ పల్లి - ఉపేందర్ - 9154298574 లను సంప్రదించగలరని తెలిపినారు

## అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా

## డ్రోన్ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించిన



### -గద్వాల మున్సిపల్ చైర్మన్ శ్రీ బి.యస్.కేశవ్

### -జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

అక్షర విజేత గద్వాల్ ప్రతినిధి

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా జి.ఐఎస్.బేస్ మ్యాప్ తయారు చేయుటకు డ్రోన్ సర్వే ద్వారా సెంట్రల్ సర్వే డిపార్ట్మెంట్ సంబంధించిన అధికారులు మరియు గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్,జిల్లా కలెక్టర్ బి.యం సంతోస్ ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే కార్యక్రమాని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిటిసిపి అడిషనల్ డైరెక్టర్ రమేష్ బాబు,సంబంధించిన అధికారులు,కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీ కౌన్సిలర్స్ గద్వాల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మ కు హాజరైన ఎమ్మెల్యే



అక్షర విజేత గద్వాల్ ప్రతినిధి

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని నాగర్ దొడ్డి గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ,ఆలయం కమిటీ మాజీ,ఛైర్మన్,వెంకట్రామిరెడ్డి తండ్రి కొత్తమాలె లక్ష్మీ రెడ్డి దశదిన కర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలు వేసి నివాళులర్పించి తన ఆత్మ శాంతి కలగాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి, నాయకులు భీమ్ రెడ్డి, నవీన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలి

### -మందమర్రి ఇన్చార్జి జిఎం

అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలని మందమర్రి ఇన్చార్జ్ జిఎం రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిఎం కార్యాలయంలో సింగరేణి విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. ఆయన ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 28 నుంచి నవంబర్ 3 వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు..

## వారం రోజులు రైల్వే గేటు బంద్




అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:
మంచిర్యాల జిల్లా రామకృష్ణ పూర్ మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే గేటు ఏడు రోజులు మూసివేయునట్లు రైల్వే శాఖ అధికారులు తెలిపారు. నవంబర్ ఒకటవ తేదీ నుంచి ఏడవ తేదీ వరకు గేట్ నెంబర్ -57 రైల్వే నిర్మాణ పనుల కోసం మూసివేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రయాణికులు అధికారులకు సహకరించగలరని కోరారు.

## బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో రమణారెడ్డి...

అక్షరవిజేత, దేవరకొండ రూరల్



దేవరకొండ నూతన ఆర్డీవోగా ఎస్. రమణారెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. దేవరకొండ డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కార్యాలయ సిబ్బంది ఆర్డీవోకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకుముందు ఇక్కడ విధులు నిర్వహించిన ఆర్డీవో బి.శ్రీరాములు గోదావరిఖని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా బదిలీ అయ్యారు. దేవరకొండలో రెండు సంవత్సరాల పాటు ఆర్డీవోగా శ్రీరాములు పనిచేశారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు



### -ఎంపికైన మాయాబజార్ కళాశాల విద్యార్థి-

అక్షర విజేత ఖమ్మం:
రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు గాను ఖమ్మం జిల్లా జట్టులో నయాబజార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి డీ గౌతమ్ ఎంపికయ్యారు. ఈనెల 27న ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో కబడ్డీ టీం ఎంపికల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థి ఎంపిక అయ్యాడు. నవంబర్ 3 నుంచి 5 వరకు మహబూబ్నగర్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఖమ్మం జిల్లా జట్టు తరఫున ఆడాల్సి ఉంటుంది. జిల్లా జట్టులో ప్రాతినిధ్యం పొందిన గౌతమును అధ్యాపకులు ప్రిన్సిపల్ కేఎస్ రామారావు, వ్యాయామ ఉపాధ్యాయుడు జి వెంకటేశ్వర్లు పలువురు అభినందించారు

## ట్రైకార్ నిధుల విడుదలపై చర్యలు తీసుకోండి



### -గిరిజన సమాఖ్య వినతి.

అక్షర విజేత ఖమ్మం :
పెండింగులో ఉన్న ట్రైకార్ నిధులను విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ గిరిజన సమాఖ్య -ఆధ్వర్యంలో కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు. మంగళవారం గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి ఆధ్వర్యంలో కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ రూ.265 కోట్ల ట్రైకార్ నిధులు -నిలుపుదల చేశారని దీంతో గిరిజన కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. 32,122 మంది -లబ్దిదారులకు నిధులు విడుదల చేసి న్యాయం చేయాలని కోరారు. గిరిజనుల అభివృద్ధికి ట్రైకార్ ద్వారా సబ్సిడీ రుణాలు -మంజూరు చేయాలని రామ్మూర్తి కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి బోడ వీరన్న, నాయకులు రాంకోటి, రాంబాబు, శ్రీను, రమేష్, రామకృష్ణ, వీరన్న, రామోజీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### వనపర్తి లో రైతంగా ప్రజా నిరసన సదస్సు ఏర్పాటు చేసిన

# మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
హాజరైన మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఎమ్మెల్సి దేశపతి శ్రీనివాస్, మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, హర్షవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్ర శేఖర్, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజు, ఆర్ఎస్ ప్రవీణ్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, భారీగా తరలి వచ్చిన రైతులు, ప్రజలు కాంగ్రెస్ ప్రభత్వం పై విమర్శలను గుప్పించిన హరీష్ రావు పదివేల మంది స్వచ్ఛందంగా తరలి రావడం చూస్తే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద రైతులు ఎంత ఆగ్రహంగా ఉన్నారనే దానికి నిదర్శనం.కొత్త పథకాలు రాలేదు, పాత పథకాలు బంద్ పెడుతున్నాడు. బతుకమ్మ చీరెలు లేవు, కేసీఆర్ కిట్లు లేవు, చెరువుల్లో చేప పిల్లలు లేవు.బీఆర్ఎస్ ప్రశ్నిస్తోందని కనుక ఆ మాత్రం అయినా చేస్తున్నారని చేస్తున్నారు.వరంగల్ డిక్లరేషన్లో అనేక హామీలు ఇచ్చారు. ఒక్కటైనా అమలు అవుతుందా?అయతే దేవుని మీద ఓట్లు.. అడిగితే తిట్లు. తిట్లతో పాటు కేసులు కూడా ఉన్నాయి.తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ.చంద్రబాబు, వైఎస్ మీద పోరాటం చేసినవాళ్లం.డిసెంబర్ 9, 2023 నాడు రుణమాఫీ చేస్తానని చెప్పి చెయ్యలేదు.పార్లమెంట్ ఎన్నికల్లో ఆగస్టు 15 వరకు చేస్తామని చెప్పి మాట తప్పారు.తన మాట నమ్మరని దేవుళ్ళ మీద ఓట్లు వేసాడు.కురుమూర్తి, జోగులాంబ అమ్మవారు, లక్ష్మీ నరసింహ స్వామి మీద ఓట్లు వేసి మాట తప్పాడు.45 వేల కోట్లు అని, 29 వేల కోట్లు అని,17 వేల కోట్లు చేసినట్లు ప్రచారం చేశాడు. కానీ సగం మందికి కూడా రుణమాఫీ కాలేదు.కేసీఆర్ అందరికీ రైతు బంధు ఇస్తూ, రేవంత్ రెడ్డి మాత్రం నిబంధనలు పెట్టి అందరినీ మోసం చేశారు పాలకుడు దేవుళ్ళ మీద ఓట్లు పెట్టి మాట తప్పితే రాష్ట్రానికి అరిష్టం అవుతుందని, అందుకే దేవుడి దగ్గరకి వెళ్లాను.ప్రజల్ని కాపాడు, ఈ పాపాత్ముడిని రేవంత్ రెడ్డి నీ క్షమించు అని దేవుడిని వేడుకున్నాను. దానికి కూడా నా మీద కేసులు పెట్టారు.రేవంత్ రెడ్డి నువ్వు నా మీద ఎన్ని కేసులు పెట్టినా నీ హామీలు అమలు చేసే వరకు, నిన్ను 'ఎగవేతల రేవంత్ రెడ్డి' అని పిలుస్తాను.రైతు బంధు, రుణమాఫీ, రైతు బీమా పేరిట రూ.150 కోట్ల రూపాయలు కేసీఆర్ రైతులకు ఇచ్చారు.కాని రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేసిండు.అన్ని పంటలకు బోనస్ అని చెప్పి, సన్నాలకు అని మాట తప్పాడు.డెడ్లైన్, పేపర్ హెడ్లైన్ ఉన్నాయి కానీ, రుణమాఫీ అమలు కాలేదు.ఒకప్పుడు వలసల వనపర్తి అనేవారు. కానీ, బుద్దారం బ్రాంచ్ కెనాల్, ఘనపురం తవ్వించామని చెప్పారు.కేసీఆర్ వలసల వనపర్తిని వరికోతల వనపర్తిగా మార్చారు. నిరంజన్ రెడ్డి ఇంజినీరింగ్, మెడికల్, నర్సింగ్ కాలేజీలు తీసుకువచ్చారు.వనపర్తిని సరస్వతి నిలయం చేసిన వ్యక్తి నిరంజన్ రెడ్డి పది నెలల్లో వనపర్తిలో పైసా పనులు జరగలేదు.అన్ని వర్గాల ప్రజలను రోడ్ల మీదకు తెచ్చిండు జివో 29 తీసుకువచ్చి ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగాలు రాకుండా చేస్తున్నాడు.ప్రజా పాలన అని చెప్పి, అర్ధరాత్రి విద్యార్థులను గుడ్డను కొట్టినట్టు కొట్టిస్తున్నాడు.పోలీసోళ్లను నమ్మడం లేదు. స్పెషల్ పోలీసులను తొలగించి, ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీశారని అన్నారు రైతులు, విద్యార్థులు అన్ని వర్గాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బీఆర్ఎస్ పోరాటం వల్లనే విద్యుత్ చార్జీలు పెంచకూడదని అంగీకరించారు.మహిళలకు రూ.2500 మహాలక్ష్మి, ఆటో డ్రైవర్లు, వ్యవసాయ కూలీలకు చెప్పిన హామీలు ఇవ్వాలి.తెలంగాణ భవన్లో లీగల్ సెల్ ఏర్పాటు చేశామని, అక్రమ కేసులకు భయపడేది లేదు 480 మందికి స్టే తెచ్చాం, ఇల్లు కూలకుండా అండగా ఉంటామని తెలిపారు.అతి చేస్తున్న పోలీసుల పేర్లు డైరీలో రాస్తున్నాం

## దేవరకొండ కల్యాణ లక్ష్మి చెక్కులు అందించిన ఎమ్మెల్యే బాలు నాయక్..



అక్షరవిజేత, దేవరకొండ రూరల్
దేవరకొండ మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు ఎమ్మెల్యే బాలునాయక్ మంగళవారం అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమణారెడ్డి, సంతోష్ ఆలంపల్లి నరసింహ, సిరాజ్ ఖాన్, నరసింహారెడ్డి, కిన్నెర హరికృష్ణ, రాంసింగ్, జీవన్ రెడ్డి పాల్గొన్నారు.



## జిల్లా రవాణా శాఖ అధికారిని కలసిన గిరిజన సంఘ నాయకులు



అక్షరవిజేత బయ్యారం
మహబూబాబాద్ జిల్లా నూతన డి.టీ.ఓ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా భద్రు నాయక్ ను శాలువాతో కప్పి పుష్ప గుచ్ఛాన్ని అందించిన బయ్యారం మండల సేవాలాల్ సేన మాజీ అధ్యక్షులు గుగులోత్ విక్రమ్ నాయక్ సందర్భంగా వారు మాట్లాడుతూ...వాహనదారులు తమ యొక్క సరైన ధ్రువ పత్రాలు లేనిదే రోడ్డు ఎక్కి అధికారులను ఇబ్బంది పెట్టకుదు అని ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెంట్ ధరించాలని హెల్మెట్ ధరించకపోవడం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇస్లావత్ మంగీలాల్,గుగులోత్ సుమన్,వాసు పాల్గొన్నారు.

## ధన్వాడ చెరువులో చేప పిల్లల పంపిణీ



అక్షర విజేత... నారాయణపేట జిల్లా/ ధన్వాడ
పెద్ద చెరువు దగ్గర మత్స్యశాఖ సంఘం వారికి చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హనుమంతు చిట్టెం మాధవ రెడ్డి, చీరాల సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోయశరణప్ప,జట్రంలక్ష్మయ్య,నీరటిరామచంద్రయ్య, జుట్ల ఆనంద్ గౌడ్, కెంచె నరేందర్,పూజారినర్సింలు,రాహమాన్ ఖాన్, ఖాదర్ భాయ్, మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు



## దేవాదాయ శాఖ కమిషనర్ ను కలిసిన కొమురవెల్లి మల్లన్న ఆలయ ఈఓ, అర్చకులు



అక్షర విజేత కొమురవెల్లి:
తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతు కొండిబా ని దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయం యందు హైదరాబాద్ లో కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ ఈవో బాలాజీ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున్, అర్చకులు సూర్యకుమార్, ఆలయ పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్ రెడ్డి, ఏఈ భాస్కర రావు, జూనియర్ అసిస్టెంట్ మధుకర్, శ్రీనివాస్ లు మంగళవారం రోజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ మల్లికార్జున స్వామి వారి ప్రసాదం శేష వస్త్రంలో వారు కమిషనర్ కి అందజేయడం జరిగింది.

# అట్టహాసంగా పొంగులేటి జన్మదిన వేడుకలు





**-వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు.**
**-ఊరువాడ పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు.**
**-బైక్ ర్యాలీలతో హెూరెత్తిన ఉమ్మడి ఖమ్మంజిల్లా.**
**-రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ.**
**-కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం.**
**-ముగింపు రోజు విజేతలకు పొంగులేటి చేతుల మీదుగా బహుమతుల పంపిణీ.**

అక్షర విజేత ఖమ్మం:
వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు.... తరించే నీవాళ్లు... స్మరిస్తూ అయినోళ్లు... నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పళవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు బైక్ ర్యాలీలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాను హెూరెత్తించారు. పురవీధులన్నీ శీనన్న కటౌట్లు, ప్లెక్సీలు, భారీ హెర్డింగ్ లతో నిండిపోయాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రతి పల్లెల్లో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు. ఖమ్మం, కూసునుంచి క్యాంపు కార్యాలయాల్లో మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో పుట్టినరోజు సంబురాలు అంబరాన్నంటాయి. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మద్దినేని బేబి స్వర్ణకుమారి, బాణోతు విజయబాయి, గుమ్మా రోశయ్య, హరినాథబాబు, కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లా రెడ్డి, కొప్పుల అశోక్, కొంగర జ్యోతిర్మయి, కీసర పద్మజా రెడ్డి, కర్లపూడి భద్రకాళి, పంతులు నాయక్, భీమనాథుల అశోక్ రెడ్డి, లింగాల రవికుమార్, గురుప్రసాద్, మియాభాయ్, కిలారు మనోహర్, ఉమ్మినేని కృష్ణ, కానుగుల రాధాకృష్ణ, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సహా వందలాది మంది పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జెండా ఊపి దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో దుంపల రవికుమార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను



నిర్వహించారు.

## ఖమ్మం, పాలేరు నియోజకర్గాల్లో.

ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో శీనన్న పుట్టిన రోజు సంబురాలను కోలాహలంగా నిర్వహించారు. రామన్నపేటలో బండి మనోజ్ ఆధ్వర్యంలో బొమ్మస్వామి గుడి వద్ద రక్తదాన శిబిరాన్ని, దానవాయిగూడెంలో చల్లా కృష్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఖమ్మం కైకొండాయిగూడెంలో నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు, రక్తదాన శిబిరాలను చేపట్టారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో సురేష్ నాయక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని, రాజీవ్ గృహకల్పలో రూరల్ మండల కమిటీ, పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా మిషనరీ చారిటీలో అన్నదాన కార్యక్రమం జరిపారు. ఖమ్మంలోని జీవన సంధ్యా వృద్ధాశ్రమం, అన్నం ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. బోనకల్, ముదిగొండ మండలాల్లోనూ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కల్లూరు మండలం నారాయణపురంలో పొంగులేటి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు వస్త్రాల పంపిణీ, పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అదేవిధంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీల ముగింపు రోజున విజేతలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ప్రభుత్వ ఆస్పటల్ ను అకస్మాత్తుగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే





**-త్వరలో 100 పడకల ఆసుపత్రి పనులు**
**- ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్**

మరిపెడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కార్యకర్తల తో సమావేశమై డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అనంతరం ప్రభుత్వ హాస్పటల్లో అకస్మాత్తుగా సందర్శించి తనిఖీ చేయడం జరిగింది హాస్పటల్లో ఉన్న డాక్టర్ రవి కుమార్ ని అడిగి బాధితుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు హాస్పటల్లో పరిశుద్ధ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని త్వరలోనే తొర్రూర్ మరిపెడ వంద పడకల ఆస్పత్రి గత ప్రభుత్వంలో మంజూరైన సంగతి అందరికీ తెలుసని అన్నారు త్వరలోనే వచ్చే బడ్జెట్లో నిధులు కేటాయించి వచ్చే ఎన్నికల్లోగా 100 పడకల ఆసుపత్రి పూర్తి చేస్తామని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ లో సందర్శిస్తున్న సందర్భంగా ఎస్ఎఫ్ఐ యూనియన్ నాయకులు విద్యార్థులు కలిసి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు అనంతరం వారికి సర్ది చెప్పి త్వరలోనే విడుదల చేస్తామని ఎమ్మెల్యే ఆమె ఇవ్వడంతో వారికి వినతిపత్రం సమర్పించారు. మానుకోట లో మెడికల్ కాలేజ్ భవనాలు త్వరలోనే పూర్తవుతుందని అన్నారు

అనంతరం మరిపెడ మోడల్ మార్కెట్లో జరుగుతున్న పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు త్వరగా పూర్తి చేయాలని నాణ్యతగా పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అనంతరం కొరవి మండలానికి వెళ్లి కందికొండ జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షి నిర్వహించి కందికొండ జాతర కు దర్శనానికి వచ్చే భక్తులకు ఏ చిన్న ఇబ్బంది కలగకుండా అన్ని శాఖల వారికి సూచనలు ఇచ్చారు కందికొండ ఉత్సవాల జాతరలో మహబూబాబాద్ జిల్లా ఖ్యాతి జగద్వితం కావాలని జాతర పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు వారితోపాటు మరిపెడ మండల పార్టీ అధ్యక్షులు పెల్లి రఘువీరారెడ్డి పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, గుగులోతు రవి, ఎల్లంపేట గండి వీరభద్రం గౌడ్, గుండ గాని వెంకన్న, అష్టల్ దస్రునాయక్, యువ నాయకులు విజయ్ నాయక్ నర్సింహారెడ్డి సురేష్ నాయక్ నవీన్ సాయి కందికొండ జాతరలో సందర్శించిన కొరివి మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బృంగి ఇంటర్నేషనల్ పాఠశాల కెప్టెన్ల ఎన్నికలు



**-పాఠశాల క్యాప్టన్ గా ఆఫ్రా ఫిర్దోస్ ఎన్నిక**
**-గాంధీ హౌస్ కెప్టెన్ లుగా బి జోషిత, ఎన్ ఉదయ్ కిరణ్**
**-బృంగి ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ కుమారస్వామి**

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బృంగి ఇంటర్నేషనల్ పాఠశాలలో క్యాప్టెన్ల ఎన్నికలు నిర్వహించామని పాఠశాల డైరెక్టర్ కుమారస్వామి తెలిపారు. బృంగి ఇంటర్నేషనల్ స్కూల్ కెప్టెన్ గా ఆఫ్రా ఫిర్దోస్ ను ఎన్నుకున్నారని తెలిపారు. గాంధీ హౌస్ కెప్టెన్లుగా బి జోషిత, ఎన్ ఉదయ్ కిరణ్ లను ఎన్నుకున్నామని ఆయన అన్నారు. ఇందిరా హౌస్ క్యాప్టెన్లు గా చైత్ర, వర్షిత్ లను ఎన్నుకున్నామని అన్నారు. రామన్ హౌస్ క్యాప్టెన్లుగా అయేషా, హర్షవర్ధన్ లను ఎన్నుకున్నామని అన్నారు. ఠాగూర్ హౌస్ కెప్టెన్లుగా శ్రీజ మణికంఠలను ఎన్నుకున్నామని అన్నారు. వాసవి బ్లేస్సి, రిషిక, స్వేచ్ఛ, భరత్, మధుసూదన్, ధీమంత్ లను వివిధ రకాల నాయకులుగా ఎన్నుకున్నారు

ఎన్నికలలో ఎన్నుకున్న వారిని బృంగి ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ కుమారస్వామి, పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి బ్యాచ్ లను పెట్టి, సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాల నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని అన్నారు. విద్యార్థులు మంచి లక్షణాలను కలిగి ఉండి, మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఉండి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ పట్టణం పాలమూరు యూనివర్సిటీ లా మరియు ఇంజనీరింగ్ కళాశాలల నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే



అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి

మహబూబ్ నగర్ లోని పాలమూరు విశ్వవిద్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న లా మరియు ఇంజనీరింగ్ కళాశాలలకు, పాలమూరు విశ్వవిద్యాలయం ఆవరణలో స్థల పరిశీలన చేశారు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అనంతరం పాలమూరు విశ్వవిద్యాలయం లో నిర్మాణం లో ఉన్న రీసెర్చ్ బిల్డింగ్ ను ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి , మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ తదితరులు ఉన్నారు.

## ఎయిర్టెల్ టవర్ విషయంలో స్థానిక 20వ వార్డు జమ్మిగడ్డ వాసుల ఆందోళన



అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

సూర్యాపేట పట్ట ణంలో 20వ వార్డు అన్నయ్యపర్తి రాజేష్ కౌన్సిలర్ వార్డులో ఎయిర్టెల్ టవర్ వేయటం విషయంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా కౌన్సిలర్ అనేపర్తి రాజేష్ మాట్లాడుతూ వార్డు ప్రజల సంక్షేమం దృష్ట్యా ఇక్కడ టవర్ వేయవద్దు అని వచ్చిన సిబ్బందిని వారు కోరారు రేడియేషన్ దృష్ట్యా టవర్ వేసే సిబ్బందిని అడగగా మాకు అన్ని పర్మిషన్లు ఉన్నాయని ఇవి ఎటువంటి క్యాన్సర్ కారకాలు కావని వీటి పైన స్థానికులకు అవగాహన లేక అడ్డుకుంటున్నారని తెలిపారు మేము చట్టపరంగా అన్ని పర్మిషన్లు తీసుకుని మాత్రమే టవర్ ను వేస్తున్నామని వారు వివరించారు.

## ఏఐటీయూసీ 105వ ఆవిర్భవ దినోత్సవాన్ని జయప్రదం చేయండి




**-ఏఐటీయుసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ పిలుపు**

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

ఈనెల 31 నుండి వచ్చే నెల 5 వరకు ఏఐటియుసి వారోత్సవాలను 105 వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ పిలుపునిచ్చారు. నేడు ఏఐటియుసి హెచ్పీసీఎల్ ఆయిల్ టాంకర్స్ యూనియన్ సమావేశంలోని ఏఐటియుసి అనుబంధ సంస్థ హెచ్పిసిఎల్ ఆయిల్ ట్యాంకర్ యూనియన్ అధ్యక్షులు బాబా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 1920అక్టోబర్ 31న ముంబై నగరంలో ఆవిర్భవించిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని అన్నారు. నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులను తరిమి కొట్టడంలో కార్మికులను ఐక్యం చేయడంలో కీలకపాత్ర వహించిందని స్వతంత్ర అనంతరం కార్మికుల హక్కుల సాధన కోసం అనునిత్యం పోరాడుతున్న ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అన్నారు. అలాంటి ఏఐటియుసి కార్మిక సంఘం 105వ ఆవిర్బావ దినోత్సవాలను వాడవాడిన కార్మికులందరూ జరుపుకోవాలని ఆ పోరాట స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆయన అన్నారు. ఈనెల 31న కామ్రేడ్ ధర్మ బిక్ష భవన్ లో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణకి ప్రజా సంఘాలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు సైదులు, రాములు, గణేష్, వెంకన్న ,లింగయ్య, నరేష్, ప్రవీణ్, నాగరాజు, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి: తుమ్మల నాగేశ్వర రావు





**-19వ డివిజన్ లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల.**

అక్షర విజేత ఖమ్మం :

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 19వ డివిజన్ ఏకలవ్య నగర్, బోనకల్ రోడ్ నెంబర్-7 నందు టి.యు.ఎఫ్. ఐ.డి సి. నిధులు ఒక కోటి 55 లక్షలతో చేపట్టిన సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని, లెవెలింగ్ సరిగ్గా ఉండాలని అన్నారు. రోడ్డు వెడల్పు వర్క్ ఆర్డర్ ప్రకారం చేపట్టాలని, పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీఓ గణేష్, 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ, కార్పొరేటర్ కమర్తపు మురళీ, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఒక్కసారి ఎమ్మెల్సీ గా అవకాశం ఇవ్వండి

# ఉపాధ్యాయ , విద్యారంగ సమస్యలకోసం కృషి చేస్తా

**-పి.ఆర్.టి.యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి.**



అక్షర విజేత ఖమ్మం :

రాష్ట్రంలో గత 10 సంవత్సరాల నుండి విద్యా రంగ పరంగా ఎలాంటి సమస్య పరిష్కరించబడలేదు . కానీ ఈ ప్రభుత్వం ఏర్పడ్డాక కేవలం 10 నెలల కాలంలోనే అనతికాలంగా పెండింగ్ లో ఉన్న పండిత పిఈటిల అప్ గ్రేడేషన్ అలాగే బదిలీలు అన్ని కేటగిరీల పదోన్నతులు ఆఖరికి మిగిలిపోయిన పదోన్నతులకు కూడా లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలను నింపడం జరిగింది . ఉపాధ్యాయులకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్న గత రెండు దశాబ్దాల కాలం నుంచి ఏ ప్రభుత్వం ఉన్నా కొట్లాడి ఉపాధ్యాయుల పక్షాన నిస్వార్థంగా పోరాడుతున్న నాకు ఒకసారి ఎమ్మెల్సీగా అవకాశాన్ని కల్పిస్తే చట్టసభల్లో విద్యారంగానికి పటిష్టపరిచేందుకు ఎలాంటి సమస్య ఉన్న పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు . అందుకోసము మొట్టమొదటగా ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ మిత్రులందరు ఫారం 19 ద్వారా ఆన్లైన్లో గాని ఆఫ్ లైన్ లో గాని ఈ నవంబరు ఆరవ తేదీ లోపల అప్లై చేసుకోవాల్సిందిగా కోరినారు . స్థానిక సంతోష్ హొటల్ ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు కొమ్మినేని అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పిఆర్టియు తెలంగాణ ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. తనను ఎమ్మెల్సీ గా ఎందుకు ఎన్నుకోవాలో తన ఏజెండ ఏమిటో తెలియజేశారు .. వాటిలో వచ్చే జూన్ వరకు ఉపాధ్యాయులందరికీ సర్వీస్ రూల్స్ ఏర్పాటు చేయించి నేడు స్కూల్ అసిస్టెంట్లుగా రిటైర్ అవుతున్న ఉపాధ్యాయులకు సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఎంఈఓ లు డిప్యూటీ డిఈఓ లు జే యల్ లాంటి ప్రమోషన్లు కల్పించేందుకుగాను కృషి చేస్తాను . సి పి ఎస్ విధానాన్ని శాసనమండలిలో ప్రస్తావించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ విషయం మీద విన్నవించి అవసరమైతే చట్ట సవరణలు కాని ప్రభుత్వ నిర్ణయాన్ని గతంలో మేనిఫెస్టో లో పెట్టించిన అంశాన్ని ప్రస్తావించి వాళ్ళందరికీ ఓపిఎస్ ఇప్పించేందుకు శక్తి వంచన లేకుండా కష్టపడతా . 3:17 జీవోను రద్దు చేయాలని గతంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టించిన విధంగా వెంటనే సాధ్యాసాధ్యాలు అనే కాలయాపన లేకుండా ఉన్నటువంటి ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొన్నటువంటి ఉపాధ్యాయ మిత్రులకు స్వాంతన చేకూరేలా వారందరికీ స్థానికతను పొందేందుకు శ్రమిస్తాను . ఎస్ ఎస్ ఏ కింద ఉన్నటువంటి అన్ని క్యాడర్లకు కేజీబీవీలకు సీసీఓలకు పిటిఐ లకు గురుకుల పాఠశాలలో కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న అందరికీ అలాగే గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సి ఆర్ టి లకు గెలిచిన వెంటనే ఎం టి ఎస్ ఇప్పించేందుకు కృషి చేస్తాను . మిగిలిపోయిన భాషా పండితులు పీఈటీలకు వెంటనే మిగిలిన పోస్టులకు అప్ గ్రేడేషన్ చేయించి పదోన్నతులు ఇప్పిస్తాను . అంతేకాకుండా ఉపాధ్యాయ సమస్యలలో సంఘాల కతీతంగా ఎవరూ నా దగ్గరకు వచ్చిన ఇప్పటివరకు వారి కోసం కష్టపడ్డాను పడతాను అలాగే వారికోసం నెలకు జిల్లా చొప్పున జిల్లా ముఖ్య కేంద్రంలో అందుబాటులో ఉండి వారి ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తాను అన్నారు . ఇట్టి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి , పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బాలాజీ నాయక్ , రాష్ట్ర నాయకులు ఓం ప్రకాష్ , అలాగే మిర్యాలగూడ నాయకులు , టీ ఎస్ టీ టీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరు నాయక్ , పి ఈ టి అసోసియేషన్ బాధ్యులు నాగుల్ మీరా , పి ఆర్ టి యు జిల్లా గౌరవాధ్యక్షులు మట్టా శ్రీనివాసరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తినేని సురేష్ , జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి శిరీష , 317 బాధితుల నుంచి దుబాకుల శ్రీనివాస్ , పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర నాయకులు పోట్ల నాగేశ్వరరావు , భద్రాద్రి జిల్లా బాధ్యులు జావేద్ మియా , కూచిపూడి దేవేందర్ , గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ , పిటి ఐ ల సంఘం అధ్యక్షులు సైదులు , సీసీఓల సంఘం అధ్యక్షులు సత్యవతి , ఎం ఆర్ సి ఓఎస్ల సంఘం అధ్యక్షులు బాబు , 98 క్వాలిఫై టీచర్ల సంఘం నాయకులు ఉమామహేశ్వరరావు అలాగే వివిధ సంఘాల బాధితులు ఈ సమావేశంలో పాల్గొన్నారు .

# టి ఎమ్మార్పీఎస్ మహాసభను విజయవంతం చేయండి

**-టి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు సిరసనోళ్ల బాలరాజు మాదిగ నాయకత్వంలో నవంబర్ 6న చలో కొత్తగూడెం**

**- టి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ శంకర్ మాదిగ**

**- సూర్యాపేట జిల్లా కేంద్రంలో కరపత్ర ఆవిష్కరణ చేసిన టి ఎమ్మార్పీఎస్ నాయకులు**

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాషపంగు సత్యం మాదిగ**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట :నవంబర్ 6న నిర్వహించే చలో కొత్తగూడెం టిఎంఆర్పిఎస్ మహాసభను విజయవంతం చేయాలని టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ శంకర్ మాదిగఅన్నారు.

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మంగళవారం రాజీవ్ నగర్ ఎస్సీ కమ్యూనిటీ హాల్లో కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాషపంగు సత్యం మాదిగ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ ఆదేశాల మేరకు టిఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిరసనోళ్ల బాలరాజు మాదిగ నాయకత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెం కేంద్రంలో లో నిర్వహించే జిల్లా మహాసభలను విజయవంతం చేయడానికి సూర్యాపేట జిల్లాలో 4 మండలాల నుండి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులను తరలించి కొత్తగూడెం మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు (ఎస్) మండల అధ్యక్షులు కొండ రవి మాదిగ, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు నకరికంటి రాంబాబు మాదిగ, పెన్ పహాడ్ మండల నాయకులు నకిరేకంటి వెంకన్నమాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఈదుల పాండు, పిడమర్తి రవి, టి ఎమ్మార్పీఎస్ మహిళ నాయకురాళ్లు వల్దాసు సువార్త, గంగారపు దుర్గమ్మ,వల్దాసు ముత్తమ్మ నేరెళ్ల జానకమ్మ,బోడ స్రవంతి,తదితరులు పాల్గొన్నారు.

### ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ )రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా

# ఎన్నికైన ఖమ్మం డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు





## -అభినందనలు తెలియజేసిన పలువురు ప్రముఖులు.

అక్షర విజేత ఖమ్మం:

ఆదివారం హైదరాబాద్ కోటి సెంటర్ లోని ఐఎంఏ హాల్ లో ఐఎంఏ రాష్ట్ర కమిటీ సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. కూసుమంచి మండలం చేగమ్మ గ్రామానికి చెందిన శ్రీనివాసరావు తన తండ్రి బొల్లికొండ నాగయ్య ప్రభుత్వ ఉద్యోగి అయినందున వారు ఖమ్మంలో నివాసం ఉన్నారు. కాకతీయ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ విద్యనభ్యసించి ఆ తర్వాత పీజీ పూర్తి చేశారు.

## ఒదిగి ఎదుగుతున్న డాక్టర్ శ్రీనివాసరావు

1999లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా బాధ్యతలు చేపట్టి. ఆర్థో స్పెషలిస్ట్ గా వైద్య సేవలు అందించారు. ఆ తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ ఎంఓగా నాలుగు సంవత్సరాలు విశేషమైన సేవలు అందించి ప్రభుత్వ జిల్లా ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడిగా జిల్లా అధ్యక్షులుగా విశేషమైన సేవలు అందించారు. 2000 సంవత్సరంలో జిల్లా ఐఎంఏలో సభ్యుడిగా చేరి జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కమిటీలు మంచి పేరు సంపాదించారు. ఆ తర్వాత కాలంలో నాలుగు సంవత్సరాల పాటు ఐఎంఏ జిల్లా కార్యదర్శిగా పనిచేసే, ఆ తర్వాత ఒక సంవత్సరం పాటు ఐఎంఏ జిల్లా అధ్యక్షులుగా సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వహించారు. తర్వాత వర్కింగ్ కమిటీ సభ్యుడిగా కొనసాగుతూ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు. డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు సేవలను గుర్తించిన ఐఎంఏ రాష్ట్ర కమిటీ ఆదివారం జరిగిన ఆ కమిటీ సమావేశంలో నిర్వహించిన ఎన్నికలలో శ్రీనివాసరావు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడిగా పేద ప్రజలకు విశేషమైన సేవలు అందిస్తూ సామాజికపరంగా తన సేవలను లైన్స్ క్లబ్ ద్వారా అందిస్తున్నారు. వైద్య పరంగా పేద ప్రజలకు సేవలు అందిస్తూ, ఐఎంఏ లో కీలక బాధ్యతలు నెరవేరుస్తూ ఖమ్మం లయన్స్ క్లబ్ సభ్యుడిగా చేరి పేద ప్రజలకు సామాజికపరంగా మరిన్ని సేవలు అందిస్తున్నారు.



2024లో ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా డాక్టర్ బొల్లికొండ బాధ్యతలు చేపట్టి ఇటీవల కాలంలో మున్నేరు వరద ముంపుకు గురైన ఖమ్మం ప్రజలను తమ అక్కున చేర్చుకున్నారు. ప్రాథమికంగా వారికి కావలసిన నిత్యావసర సరుకులను, దుస్తులను అందించి తన మానవీయతను చాటుకున్నారు. వైద్య పరంగా సామాజికపరంగా పేద ప్రజలకు అండగా నిలిచి అనేక రకాల సేవలు అందిస్తూ, విద్యాపరంగా రామకృష్ణ విద్యాలయం కమిటీ సభ్యుడిగా తన సేవలను అందిస్తున్నారు.

## పలువురి ప్రముఖుల అభినందనలు

ఎదిగి ఒదుగుతూ, ఒదిగి ఎదుగుతున్న డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు ఐఎంఏ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా ఎన్నిక పట్ల పలువురు ప్రముఖులు ఆయనను అభినందించారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ రవీంద్ర రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ కే ప్రసాద్ రావు, ఖమ్మం ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ ఎలమంచిలి రవీంద్రనాథ్, డాక్టర్ గురునాథం, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, ఐఎంఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, డాక్టర్ జగదీష్, కమిటీ సభ్యులు డాక్టర్ రెహనా బేగం ఖమ్మం కు చెందిన పలువురు ప్రముఖ వైద్యులు శ్రీనివాసరావును అభినందించారు. లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వై ప్రభాకర్ రెడ్డి, ఎక్స్ లయన్ జిల్లా గవర్నర్ రాఘవరెడ్డి, రీజినల్ జోనల్ చైర్మన్ డాక్టర్ పూర్ణచంద్రరావు, ఖమ్మం లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్ తదితరులు డాక్టర్ బొల్లికొండను అభినందించారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

### -ఓటర్ నమోదుకు నవంబర్ 28 చివరి తేదీ
### -ఓటర్ నమోదుకు నవంబర్ 9, 10 తేదీలలో బూత్ స్థాయిలో ప్రత్యేక శిబిరాల ఏర్పాటు
### -జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ఓటు హక్కు ప్రాముఖ్యతపై యువతలో అవగాహన కల్పించి ఓటర్ గా నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఓటరు ముసాయిదా జాబితా పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సమావేశం నిర్వహించి ఓటర్ ముసాయిదాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అక్టోబర్ 29 నుండి నవంబర్ 28 వరకు నూతనంగా ఓటరు నమోదు, ఏవైనా మార్పులు చేర్పులతో పాటు ఓటరు జాబితాలో అభ్యంతరాలపై ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీలు పోలింగ్ బూత్ స్థాయిలో ఏజెంట్లను నియమించే దిశగా జాబితాలను సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఓటరు నమోదుకు నవంబర్ 28వ తేదీ చివరి తేది వున్నందున నవంబర్ 9, 10 తేదీలలో ఓటుర్ నమోదుకు బూతు స్థాయిలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వని చూసుకొని ఓటరుగా నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు.ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు చేసుకోదలచిన వారు ఫారం-8 ద్వారా అదేవిధంగా ఫారం-6 ద్వారా నూతన



ఓటరుగా నమోదుకై దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో 1133 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. జిల్లాలో ఓటర్ ముసాయిదా జాబితాలో 9,90,858 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో 4,88,679 మంది పురుషులు, 5,02,144 మంది స్త్రీల ఓటర్లతో పాటు 35 మంది ఇతర ఓటర్లుగా నమోదయ్యారని ఆయన తెలిపారు. పరిగి నియోజకవర్గంలో 2,68, 583 మంది ఓటర్లకు గాను 1,34,482 మంది పురుషులు, 1,34,092 మంది స్త్రీలు, 9 మంది ఇతర ఓటర్లు ఉన్నారన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో 2,32,884 మంది ఓటర్లు నమోదు కాగా 1,15,531 మంది పురుషులు, 1,17,339 మంది స్త్రీలు, 14 మంది ఇతర ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. తాండూర్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,45,941 ఉండగా 1,19,081 మంది పురుషులు 1,26,853 మంది స్త్రీలు 7 గురు ఇతర ఓటర్లు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా కొడంగల్ నియోజకవర్గం లో 2,46,450 మంది ఓటర్లలో 1,19,585 పురుష ఓటర్లు ఓటర్లు కాగా 1,23,860 మంది స్త్రీల ఓటర్లతో పాటుగా 5 మంది ఇతర ఓట్లు కలిగి ఉన్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీ, డిప్యూటీ తహసీల్దార్ డి.ఉష్యా, సిబ్బంది పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానం వెంటనే అమలు చేయాలి

### - టీఎస్ సిపిఎస్ఈయు రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని టి ఎస్ సి పి ఎస్ ఇ యు రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ హాల్ లో టి ఎస్ సి పి ఎస్ ఇ యు ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ, ప్రభుత్వ మ్యానిఫెస్టోలో ఉద్యోగులకు ఇస్తామన్నా పాత పెన్షన్ విధానంను వెంటనే అమలు జరిగేలా చూడాలన్నారు. గత రెండు దశాబ్దాలుగా సామాజిక - భద్రత లోపిస్తున్న సీపీఎస్ ను రద్దు చేయాలన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధికంగా భారంగా మారనున్న కంట్రీబ్యూటరీ పెన్షన్స్ స్కీం విధానం పట్ల తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇటీవల కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్, చత్తీస్ ఘడ్, జార?ండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారని, మన రాష్ట్రంలో




కూడా పునరుద్ధరించాలని కోరారు.విస్తృత స్థాయి సమావేశంలో భాగంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, రాష్ట్ర సెల్ కన్వీనర్ వెంకటేష్, రాష్ట్ర సాహిత్య సభ్యులు మురహరి, అన్ని మండలాల ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో వరుస దొంగతనాలు




### -ఆదివారం చివ్వేంల, సోమవారం సూర్యాపేట టౌన్ మంగళవారం....
### -తాలం వేసున్న ఇండ్లు వారి టార్గెట్
### -ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సూర్యాపేట పోలీస్ శాఖ

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

గత కొన్ని రోజులుగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా దొంగలు హల్చల్ చేస్తున్నారు. వరుస దొంగతనలతో ప్రజలు హడలెత్తిపోతున్నారు. దొంగల ముఠా ఎప్పుడు ఎవరిల్లు దోచుకుంటారో తెలియక జనాలు భయాందోళనకు గురవుతున్నారు. ఆదివారం రాత్రి చివ్వేమ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం మరువకముందే సోమవారం రాత్రి సూర్యాపేట మునిసిపాలిటీ 14వ వార్డు స్నేహ నగర్ లోని కొమ్ము ప్రభాకర్ అనే వ్యక్తి ఇంట్లో 7 తులాల బంగారం, 5 తులాల వెండి, లక్ష రూపాయల నగదు దొంగిలించారు. ఇంటికి తాళం కనిపిస్తే చాలు వారి చేతివాటం చూపిస్తున్నారు. ఊరెళ్ళిన ప్రభాకర్ కుటుంబం తిరిగి వచ్చి చూస్తే వారింట్లో దొంగలు పడ్డారని గ్రహించారు. చేసేది ఏమిలేక పోలీసులకు సమాచారం అందించారు వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఫింగర్ ప్రింట్ కలెక్ట్ చేసుకున్నారు. గతంలో దొంగతనం చేసిన దొంగలకు ఇప్పుడు జరిగిన దొంగతనాలకు సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ ఘటనపై సూర్యాపేట సీఐ సురేందర్ రెడ్డి బాధితులనుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# పిట్లం నూతన పంచాయతీ కార్యదర్శి గా బలరాం



అక్షర విజేత పిట్లం.

పిట్లం గ్రామపంచాయతీ నూతన కార్యదర్శిగా బలరాం పదే బాధ్యతలు చేపట్టారు. వివరాలు కామారెడ్డి జిల్లా పిట్లం మండలం పిట్లం గ్రామ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించినటువంటి యాదగిరి జుక్కల్ కు బదిలీ కాగా జుక్కల్ పంచాయతీ కార్యదర్శి పిట్లంకు బదిలీపై బలరాం పంచాయతీ కార్యదర్శులు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన పంచాయతీ కార్యదర్శి బలరాంకు ఘనంగా శాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ పిట్లం గ్రామ పంచాయతీ పరిధిలోగల ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహిస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 2న కార్తీక మాసం జాతర లో కొబ్బరి చిప్పలు ప్రోగు చ్చేసుకొనే హక్కు వేలం పాట




### -ఆలయ ధర్మకర్త ఎన్ పద్మనాభం, ఈవో టి నరేందర్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం అనంతగిరి దేవాలయం నందు కార్తీక మాసం లో నవంబర్ 5 నుండి 30వరకు దేవస్థానం నందు కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకొనే హక్కు గురించి నవంబర్2 శనివారం ఉదయం 11గంటలకు ఆలయ ప్రాంగణం లో హక్కు వేలం పాట జరుపబడునని ఆలయ ధర్మకర్త ఎన్ పద్మనాభం, ఆలయ ఈవో టి నరేందర్ లు పేర్కొన్నారు.హక్కు పొందటం కోసం 10 వేల రూపాయల డిపాజిట్ చేయాలని అన్నారు.హక్కు పొందని వారికి తిరిగి డిపాజిట్ వాపసు ఇవ్వబడునని తెలిపారు.కావున ఆసక్తి కల వారు వేలం పాటలో పాల్గొనాలని వారు తెలిపారు.

# రతన్ టాటా ప్రతి వ్యాపారంలో ప్రజలు భాగస్వామ్యులు





## -టాటా క్యాపిటల్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ.

అక్షర విజేత ఖమ్మం:-

టాటా రతన్ టాటా చేపట్టిన ప్రతి వ్యాపారం లో ప్రజలు 65 శాతం బాగా స్వామ్యులుగా ఉండటం అభినందనీయం ఎన్ఎస్ ఎం అమరేశ్ సాహ్,జడ్ ఎస్ ఎం భాను ప్రకాష్,ఆర్ ఎస్ ఎం అశోక్ మైత్రి అన్నారు.మంగళవారం ఖమ్మం జిల్లా టాటా క్యాపిటల్ మైక్రో ఫైనాన్స్ ఖమ్మం జిల్లా ఏరియా మేనేజర్ కంచర్ల రవికిరణ్ ఆధ్వర్యంలో ఇటీవల సంభవించిన మున్నేరు వరద ప్రాంత బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయంలో భాగంగా 3 వేల మంది కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏఆర్ ఏసీపీ విజయ్ బాబు,త్రీ టౌన్ సిఐ రమేష్,ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు చిన్ని కృష్ణ రావు అటెండయ్యారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రతన్ టాటా సేవలను ఉద్దేశించి మాట్లాడారు.టాటా ఉప్పు దగ్గర నుంచి విమానం వరకు ప్రతి వ్యాపారం లో 65 శాతం ప్రజలను భాగస్వామ్యం చేస్తూ రతన్ టాటా తీసుకున్న నిర్ణయం అభినందనీయం అన్నారు.తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.3 వేల మంది ప్రజలకు 3వేల విలువచేసే నిత్యవసర కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టాటా క్యాపిటల్ ఎన్ఎస్ఎం,జడ్ ఎస్ ఎం,ఆర్ఎస్ ఎం,ఏఎస్ ఎం కంచర్ల రవి కిరణ్,ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ పిట్టల ఉపేందర్,లోన్ ఆఫీసర్లు గుంజునూరి శిరీష, వినోద్,వినయ్, అఖిల్,రాజు,సైదా బాబు,అన్వేష్,నవీన్,లవన్,రోజా,నవీన్,సురేష్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లితండ్రులదేప్రధానబాధ్యత :సామాజిక మార్గదర్శకులు వారే





అక్షర విజేత ఖమ్మం:-

నేటి మన సమాజంలో పాశ్చాత్య ధోరణి ప్రభావం పెరిగిన నేపథ్యంలో విచ్చలవడితనం , నైతిక విలువల పతనం, వ్యభిచారం , వివాహ వ్యవస్థ చిన్నాభిన్నం, నేరాలు, ఘోరాలు విస్తృతం కావడం , సామాజిక మధ్యమాల విష ప్రచారం , వివాహ వేతర సంబంధాలు , స్వలింగ సంపర్కాలు , అసమానతలు పెరగడం , కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుండటం .... నేపథ్యంలో దివ్య ఖురాన్ బోధనలు , ప్రవక్త మహమ్మద్ ( స ) జీవిత విధానం , ఇస్లాం మౌలిక ధర్మాల గురించి ప్రస్తుత తరం విస్మరించిన ఫలితమేనని , రాబోయే తరాల భవిష్యత్తు అంధ కారం కాకుండా ఉండాలంటే రేపటి భావిపరులైన పిల్లలను సన్మార్గంలో నటించాల్సిన అవశ్యకత నేడు ఎంతో ఉందని , ఈ విషయంలో తల్లితండ్రులదే ప్రధాన బాధ్యత , వారే సామాజిక మార్గదర్శకులని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మంగళవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో నైతికతే నిజమైన స్వేచ్ఛ అంశంపై జమాతే ఇస్లామి హింద్ మహిళ విభాగం ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇస్లామీ హిందూ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి ఇషరత్ బాను మాట్లాడుతూ మనదేశంలో పాశ్చాత్య సంస్కృతి వేగంగా ప్రబలిపోతున్న క్రమంలో మన విలువలు కూడా అంతే వేగంగా దిగజారి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలు అల్లా అమానత్ , వారిని సరైన దారిలో నడిపించాల్సింది ఆ పిల్లల తల్లిదండ్రులే అన్నారు. తల్లి పాదాల కిందనే స్వర్గం ఉందని చెప్పిన ఇస్లాం గురించి విష ప్రచారం జరుగుతుందని , ఓవైపు మధ్యాపానం, వ్యభిచారం మరోవైపు అమ్మాయిలు జన్మిస్తే వారిని ఆ వెంటనే సజీవంగా పూడిచి వేసే అనాగరిక సమాజంలో నైతిక విలువలు పునాది మీద పుట్టిన దే ఇస్లామన్నారు. ఏదైనా విషయం పిల్లలకు సులువుగా అర్థం కావాలంటే మెల్లమెల్లగా వా రి కి ఆ విషయాన్ని బోధించాలని , ఇస్లాం తొలిదశలో మద్యపానం పై వెంటనే నిషేధం ప్రకటించక మద్యం సేవిస్తే నమాజు ఆచరించకూడదని వివరిస్తూ పూర్తిగా ఆ తర్వాత మద్యపానాన్ని నిషేధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఇంతకుముందు ప్రసంగించిన వక్తలు ఈ విషయాన్ని చెప్పిన అంశాన్ని గుర్తుచేస్తూ మనమంతా ఈ విషయంలో సంఘటితంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం స్టేట్ డైరెక్టర్ బుష్రా రెహమాన్ మాట్లాడుతూ నైతిక విలువల పెంపుదల విషయంలో పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహితులు గా అన్ని విషయాలలో మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. టెక్నాలజీ ,సామాజిక మాధ్యమాల విష ప్రభావం వారిపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. జమాతే ఇస్లామీహింద్ మహిళా విభాగం స్టేట్ డైరెక్టర్ గజాల ఆతహర్ మాట్లాడుతూ దివ్య గ్రంథం ఖురాన్ లో అల్లా మానవులకు ఎలా జీవించాలి అనే విషయంపై స్వేచ్ఛ ఇచ్చాడని , ఆ స్వేచ్ఛ మరొకరి స్వేచ్ఛను హరించ కుండా చూసుకోవాలన్నారు. నేటి సామాజిక రుగ్మతలకు ప్రధాన కారణం గ్రహించిన తల్లిదండ్రులు వాటి ప్రభావం తమ పిల్లలపై పడకుండా నిజమైన స్వచ్ఛ నైతిక తో కూడిన దనే విషయాన్ని వివరించాలన్నారు. ఇంద్రనగర్ జమాతే ఇస్లామీ హింద్ అధ్యక్షురాలు హుస్సేన్ బి తెలుగులో ప్రసంగిస్తూ నైతికతే నిజమైన స్వేచ్ఛ అనే విషయాన్ని అనేక ఉదాహరణలతో వివరిస్తూ నైతిక విలువలు పడిపోతే మొత్తం సమాజం భవిష్యత్తు అంధకారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ పిల్లల తల్లిదండ్రులు ఈ విషయంలో తమ పిల్లల కు మార్గదర్శకత్వం వహించాలని పిలుపునిచ్చారు. తొలుత ఖురాన్ పఠనం తో బహిరంగ సభ ప్రారంభమైంది. సభ అనంతరం నైతి కతే నిజమైన స్వేచ్ఛ అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలైన వారికి షీల్డ్స్,సర్టిఫికెట్ లను ప్రధానం చేశారు. అధ్యక్షత వహించిన జమాత్ ఇస్లాం హింద్ ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు అస్మా అంజుమ్ మాట్లాడుతూ నిజమైన స్వేచ్ఛ అంశంపై తాము నిర్వహించిన ప్రచారం, అవగాహన సదస్సులు సరిపోవని ఇంకా చేయాల్సిన కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఖిల్లా , ఇస్లాంపేట అధ్యక్షులు అప్సియా అంజుమ్ , ఖాసిమా షాహిన్ సదఫ్ , జాహెరా , నుసరత్, ఫర్జానా,నూర్జహాన్ , నసీమ,ఆరిఫా ఫాతిమా పాల్గొన్నారు.

# గురుకుల ఉపాధ్యాయుడు ప్రశాంత్ కుమార్ కు సన్మానం





అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండలం తాటిపెల్లి గురుకుల పాఠశాల మరియు కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు డి.ప్రశాంత్ కుమార్ టిఆర్ఈఐటిఏ (తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ టీచర్స్ అసోసియేషన్) స్టేట్ కో-ఆపరేటివ్ మెంబర్ గా ఎన్నికైనందున మంగళవారం ప్రిన్సిపల్ మానస మరియు తోటి ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించి అభినందించారు.అక్టోబర్ 27వ తేదీ ఆదివారం హైదరాబాద్ నాంపల్లిలోని ఎన్జీవో భవన్ లో ప్రొఫెసర్ హర గోపాల్, కోదండరాం,ట్రీట రవిచందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో ప్రశాంత్ కుమార్ ను టిర్ఈఐటిఏ స్టేట్ కో-ఆపరేటివ్ మెంబర్ గా ఎన్నికయ్యారు.

## బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని పరమర్శించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



అక్షర విజేత పిట్లం.

పిట్లం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి బలరాం రెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందడంతో మంగళవారం జుక్కల్ నియోజక వర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పిట్లం కాంగ్రెస్ పార్టీ నాయకులు,రాంపూర్(కలన్) గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అవినీతి అధికారుల పై చర్యలు తీసుకోవాలి



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ పట్టణంలో కొంతమంది అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా మంగళవారం డీఎస్పీ రామానుజంకు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పైసల్ బిన్ సారి మాట్లాడుతూ.. కొంతమంది అధికారులు ప్రజలను తీవ్ర ఇబ్బందులు పెడుతూ మామూళ్లను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వీరిపై చర్యలు తీసుకోవాలని డీఎస్పీ కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆయన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న



## -టాస్క్ ఫోర్స్ ఎస్పి రమణారెడ్డి

అక్షర విజేత మల్యాల కొండగట్టు

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని మంగళవారం టాస్క్ ఫోర్స్ ఎస్పీ రమణారెడ్డి,(హైదరాబాద్) కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఆలయ అధికారులు అర్చకులు వారికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ ఆలయ అర్చకులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



అక్షర విజేత మరిపెడ:-

మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సూచన మేరకు మంగళవారం ఓర సంధ్య , అనంతుల వెంకన్న లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. వారు మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్య చికిత్సలు చేయించుకున్న పేదలకు సీఎంఆర్ఎఫ్ చేయూతనిస్తుందని అన్నారు. చెక్కులను అందజేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరబోయిన. ఉప్పలయ్య. రేఖ. శ్రీనివాస్ గౌడ్, పెద్దపులి శ్రీను, పులుసు మల్లేష్ గౌడ్. ఓరా.ఉప్పలయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేఖ. ప్రవీణ్ కుమార్. రేఖ నరేష్ , రేఖ సురేష్, బైరజు నాగేంద్ర చారీ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే అసత్యపు ఆరోపణలు

అక్షర విజేత:చిగురుమామిడి

చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చిటమల్ల రవీందర్,జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి లు పత్రిక సమావేశం నిర్వహించారు వారు మాట్లాడుతూ

మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజక వర్గానికి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని, బలహీన వర్గాల నాయకుణ్ణి విమర్శిస్తే చూస్తూ సహించబోమని హెచ్చరించారు.ఒడితెల సతీష్ కుమార్ రెండుసార్లు శాసనసభ్యులుగా గెలిచి అధికారంలో ఉండి కూడా గౌరవెల్లి రిజర్వాయర్ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. 2014, 2018 లలో ఎన్నికల ప్రచారంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా కుర్చీ వేసుకుని ప్రాజెక్టును పూర్తి చేస్తానని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచారు. 2007లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో 1.43 టీఎంసీలతో శంకుస్థాపన చేసి, 2015లో మాజీ ముఖ్యమంత్రి 8.23 టీఎంసీల సామర్థ్యానికి పెంచుతూ రీడిజైన్ చేశారన్నారు. రీడిజైన్ అనంతరం పర్యావరణ అనుమతులు తీసుకోని పనులు పూర్తి చెయ్యాలని కనీస పరిజ్ఞానం బి ఆర్ ఎస్ నాయకునికి లేకపోవడం శోచనీయం. రిజర్వాయర్ పనులు 95 శాతం పూర్తి చేశామని చెప్పుకునే మాజీ శాసనసభ్యులకు భూ నిర్వాసితులకు పూర్తి పరిహారం చెల్లించి, మేజర్లైన 110 మంది నష్టపరిహారం 1000 కుటుంబాలకి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోవడంతో వారు పర్యావరణ ట్రిబ్యులను ఆశ్రయించిన సంగతి తెలిసి కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. భూ నిర్వాసితులను పోలీసు బాలగాలతో కొట్టించి బలవంతంగా ఖాళీ చేయించారు. పరిహారం కోసం ధర్నా చేస్తున్న రైతులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టించిన సంగతి మర్చిపోయారా. ప్రాజెక్టు నిర్మాణానికి ఉన్న అన్ని ఆటంకాలు తొలగించి, నష్టపరిహారం ఇప్పించి పనులు పూర్తి చేయించే బాధ్యత మీకు లేదా అన్నారు. కాలువల కింద భూసేకరణ చేయకుండా,కాల్వలు తవ్వకుండానే పనులు అడ్డుకుంటున్నారని అధికార పార్టీ నాయకులతో ధర్నాలు చేయించడం సిగ్గుచేటైన విషయం. మంత్రి పొన్నం ప్రభాకర్ గెలిచి సంవత్సరం తిరగకుండానే ప్రాజెక్టు కాల్వ నిర్మాణాలకు, భూసేకరణకు పనులు పూర్తిస్థాయిలో పూర్తి అయ్యేందుకు 437 కోట్ల నిధులు మంజూరు చేయించడం అభివృద్ధి పట్ల తమ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. నియోజకవర్గం నిత్యం పాటుపడుతూ ఇప్పటికే దాదాపు 1000 కోట్లు మంజూరు



చేయించిన ఘనత పొన్నం ప్రభాకర్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే తన పదేళ్ల కాలంలో బడుగు బలహీన వర్గాలైన బీసీ ఎస్సీ సామాజిక వర్గాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కొంతమంది అగ్రకుల భజనపరుల చేతిలో కీలుబొమ్మగా మరి సామాన్య ప్రజలకు దూరమయ్యారన్నారు. మీకు నిజంగానే దళిత బహుజనుల సంక్షేమ పట్ల రాజరాభిమానాలు ఉంటే ఇప్పటివరకు మీరు శుభ అశుభ ఎంతమంది బలహీన వర్గాల ఇండ్లకు వెళ్లి సందర్శించారో లెక్క చెప్పాలన్నారు. అగ్రకులాలను ఒకరకంగా, బడుగు బలహీన వర్గాలను వివక్షతో ఇంకోరకంగా కపట నీతిని ప్రదర్శించిన మీకు బడుగు బలహీన వర్గాల నాయకుడు ఉన్న ప్రభాకర్ ను విమర్శించే నైతికహక్కు లేదన్నారు. శాసనసభ్యునికి, మంత్రికి ఉన్న బాధ్యతలు, పాలనా పరిధిలు మాజీ శాసన సభ్యుడు వొడితెల సతీష్ కుమార్ కు తెలియక పోవడం శోచనీయమన్నారు. పొన్నం ప్రభాకర్ మంత్రిగా వివిధ కార్యక్రమాలతో బిజీగా ఉన్నప్పటికీ నిరంతరం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పూర్తి అవగాహనతో ఉన్నారన్నారు. మీ పదేళ్ల పాలన మంత్రి సంవత్సరపు పాలనలో ఉన్న మార్పును నియోజకవర్గ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను పది సార్లు చెప్పిన గడిచిన పెట్టే మీకు, సమస్య చెప్పగానే పరిష్కారం దిశగా ఆలోచించి అభివృద్ధి కోసం పాటుపడే మంత్రి నక్కకు నాగలోకంకు ఉన్న తేడా అని గమనించాలి. నిత్యం నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న బలహీన వర్గాల నాయకుడు పొన్న ప్రభాకర్ ను ఇకముందు విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమని తీవ్రంగా హెచ్చరించారు. ఈ పత్రిక సమావేశంలో పూల లచ్చిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, వంగ కనుకయ్య,అందెబోయిన సంపత్ సందె బోయినరాజు, ఎన్నో సంపత్, తాళ్ల పెల్లి సంపత్,బెజ్జంకి అంజయ్య, దులిమిట్ట నరసింహారెడ్డి, గుజ్జుల రాజు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్..!

అక్షర విజేత గద్వాల్ ప్రతినిధి

జోగులాంబ గద్వాల: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులతో కలసి పాల్గొని రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, ప్రమాదాలకు కారణమవుతున్న అంశాలను గుర్తించాలన్నారు. కొత్త బ్లాక్ స్పాట్లను గుర్తించి, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులు ఈ బ్లాక్ స్పాట్ల జాబితాను అందించాలని అన్నారు.హైవేల పక్కన ఉన్న మద్యం దుకాణాలు, ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను ఎక్సైజ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం ఆర్ అండ్ బీ శాఖ నుండి అసిస్టెంట్ ఇంజినీర్ ఎ ఇ పోలీసు శాఖ నుండి ఒక అధికారి కలసి ఒక సమన్వయ బృందంగా పనిచేయాలన్నారు. ప్రధాన జాతీయ రహదారి జిల్లాలో ఉన్నందున నిర్మాణంలో ఏవైనా లోపాలు ఉన్న సరిచేయాలని, ప్రమాదాల ప్రాంతాలలో వెంటనే అందుబాటులో ఉండేలా అంబులెన్సులు, పెట్రోలింగ్ వాహనాలు, జేసీబీ, క్రేన్లు ఉండాలని సూచించారు. స్పీడ్ గన్ తనిఖీలు క్రమం తప్పకుండా రొటీన్ పద్ధతిలో కాకుండా ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలని అన్నారు. ముఖ్యంగా ప్రమాదాలకు ఆస్కారం ఉన్న మూలమలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, నిర్మాణ లోపాలను పరిష్కరించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ప్రమాద ప్రాంతాలలో




వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. రవాణా శాఖ అధికారులు వాహనాల లోడ్ ఫిట్‌నెస్‌ను పర్యవేక్షించాలని సూచించారు. ఆర్టీసీ డ్రైవర్లు, ప్రైవేట్ వాహనాల ఆపరేటర్లు రోడ్డు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.పోలీస్, ఆర్ బీ, రోడ్ ట్రాన్స్‌పోర్ట్, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల వంటి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, ఈఈ పి.ఆర్ ఈఈ దామోదర్ రావు, జిల్లా రవాణా అధికారి వెంకట్ రమణ రావు, ఆర్ అండ్ బి ఎ.ఈలు, పోలీస్, రవాణా, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల సంస్థ, ఆర్టీసీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,ఎక్సైస్,డి.ఆర్.డి.ఓ అధికారులు తదితరులు, పాల్గొన్నారు.

## పేదప్రజలనివాసాలుకూల్చివేస్తామంటే ఊరుకోం ఉద్యమిస్తాం..

# అభివృద్ధికి ఆటంకం కాదు

**- సిపిఎం పార్టీ**

**జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు.**

అక్షర విజేత ఖమ్మం:

ఖమ్మం నగరంలోని 3 టౌన్ ప్రాంతంలో 28 వ డివిజన్ ప్రకాష్ నగర్ వెనుక భాగంలో గతంలో రైతులు పంట కాలువ కోసం భూమిని ఇచ్చారు కాలువ ఏర్పడింది కాలక్రమంలో ఆ పంట కాలువ కాస్త మురికి కాలువగా మారింది పట్టణంలోని మురుగునీరు ఆ కాలవ తర్వాత కాలంలో అండర్ గ్రౌండ్ పైపులు వేసి కాల్వను పూడ్చి ఇప్పుడు ఆ అండర్ డ్రైన్ కాల్వ పై రోడ్డు నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టు కోసం కొంతమంది కార్పొరేటర్లు కొంతమంది సిబ్బంది ప్రయత్నం చేస్తూ గత 40 సంవత్సరాల నుంచి నివాసం ప్రజలకు ఇండ్లకు రెడ్ మార్క్ పెట్టి 20 గజాలు 15 గజాలు చొప్పున ఇల్లాలు తొలగించాలని ప్రయత్నం చేస్తున్నారని ఇది దుర్మార్గం అని చర్యని ప్రజలకు ఆటంకం కాకుండా 30 అడుగుల రోడ్డు ఏర్పాటు చేయాలని ఏ ఒక్క ఇల్లు తొలగించిన సిపిఎం పార్టీ ప్రజలకు అండగా నిలబడి ఈ ప్రజా వ్యతిరేక చర్యలకు ఎదుర్కొంటామని వారి గండగ నిలబడి సిపిఎం పార్టీ పోరాడుతుందని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు అన్నారు ఈరోజు ప్రకాష్ నగర్ ప్రజల సమస్యలపై ఖమ్మం మేయర్ కు మెమొరన్ అందజేయటం జరిగింది ఈ సందర్భంగా యర్రా



శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రకాష్ నగర్ పంటకాలను సమగ్ర పరిశీలన చేయాలని కాలువ మధ్య నుండి అటు ఇటు కలిపి 30 అడుగుల రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఇండ్లను తొలగించవద్దని ఖమ్మం మేయర్ శ్రీమతి కే నీరజ గారికి విన్నపించటం జరిగింది మేయర్ గారు మాట్లాడుతూ పై అధికారులతో మాట్లాడి మంత్రి గారితో మాట్లాడి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ 3 టౌన్ కార్యదర్శి బుక్కా శ్రీనివాసరావు సిపిఎం పార్టీ త్రీ టౌన్ నాయకులు ఎస్ కే మామ్ రంగు హనుమంత చారి సీనియర్ నాయకులు య మని వెంకటేశ్వర్లు శాఖ కార్యదర్శి నాయిని నరసింహారావు మొగిలి శెట్టి అప్పారావు కన్నయ్య రేణుక లక్ష్మీ ధనమ్మ రామలక్ష్మి సీతమ్మ తదితరులు పాల్గొన్నారు ..ఇట్లు సిపిఎం ఖమ్మం

## పలు బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసిన భట్టి విక్రమార్క



అక్షర విజేత ఎర్రుపాలెం:

విజన్ ఉన్న నాయకుడు అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లుభట్టి విక్రమార్క మంగళవారం ఎర్రుపాలం మండలంలో పలు అభివృద్ధి రోడ్లకు శంకుస్థాపన చేశారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ప్రథమంగా మొలుగుమాడు గ్రామంలోనిమధ్యాహ్నం రెండు గంటలకు ములుగుమాడు నుంచి నాగవరపాడు రెండు కోట్ల 75 లక్షలు అంచనా వ్యయం గల బీటీ రహదారులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వివిధ గ్రామాలైన చొప్పకట్లపాలెం నుంచి బుచ్చిరెడ్డిపాలెం మూడు కోట్ల 40 లక్షల రోడ్డుకు, మామునూరు నుంచి రాజులు దేవరపాడు 90 లక్షలు, మామునూరు నుంచి లక్ష్మీపురం బుచ్చిరెడ్డిపాలెం 2 కోట్ల 30 లక్షలు అంచనా గల రోడ్లకు శంకుస్థాపన చేశారు. ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా ప్రమాద రహితమైన రహదారులుగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న అధికారులు, క్లస్టర్ ఇంచార్జిలు, అనుబంధం అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు విరివిగా పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన రావి శ్రీనివాస్



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ పట్టణానికి చెందిన సయ్యద్ మోహత్రం అలీ, అఖిల్ సింగ్ పేర మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నేడు సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ రావి శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులకు తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రవేటు ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం చేసుకున్న వారు సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థికసాయం అందించడం జరుగుతుందని తెలిపారు.

## బీజేపీ క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రారంభం



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ లో క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర అధికార ప్రతినిధి టి. వీరేందర్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీజేపీలో వీలైనంత ఎక్కువ మంది యాక్టివ్ సభ్యులను తీసుకోవాలని సూచించారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బీజేపీ సభ్యులుగా చేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉన్నారు.

## నూతన గ్రంథాలయాల కు నిర్మాణాలకు రూపకల్పన



**-తాండూరు పట్టణంలోని గ్రంథాలయాన్ని అభివృద్ధి పరుస్తాం**

**- జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజేష్ రెడ్డి**

అక్షర విజేత, తాండూరు

వికారాబాద్ జిల్లాలో నూతన గ్రంథాలయం నిర్మాణాలకు రూపకల్పనకు సిద్ధం చేయడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం తాండూరు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదేశాలతో పట్టణంలోని గ్రంథాలయాన్ని చైర్మన్ రాజేష్ రెడ్డి సందర్శించారు. ఇక్కడి గ్రంథాలయం లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రంథాలయ పునర్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నూతన గ్రంథాలయా నిర్మాణాలకు రూపకల్పనకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సూచనతో నూతన గ్రంథాలయాన్ని నిర్మించడం జరుగుతుందని తెలిపారు. దీంతో పాటు తాండూరులోని గ్రంథాలయ పురోగతి పనులు పూర్తి చేసేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, డైరెక్టర్లు, నాయకులు తదితరులు ఉన్నారు

## అంగన్వాడి ఆయమ్మలకు ఘనంగా వీడ్కోలు సన్మానం



అక్షర విజేత పిట్లం.

గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నటువంటి అంగన్వాడి ఆయమ్మలు రిటైర్డ్ అయిన సందర్భంగా వారికి ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక అంగన్వాడీ టీచర్లు ఘనంగా సన్మానించారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని అన్నారం అంగన్వాడి సెంటర్ ఆయమ్మ శాంతమ్మ మరియు పిట్లం ఫస్ట్ అంగన్వాడి సెంటర్ సాయవ్వ సెకండ్ అంగన్వాడి సెంటర్ సాయవ్వ ముగ్గురాయమ్మలు రిటైర్మెంట్ అయిన సందర్భంగా వారికి మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక అంగన్వాడీ టీచర్లు ఘనంగా సన్మానించి వారికి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు గత కొన్ని సంవత్సరాలుగా చేసిన సేవలు గణనీయమని వారి అనుభూతిని మర్చిపోలేనిది అని వారు రిటైర్మెంట్ అయి వెళ్లడం చాలా బాధాకరమైన విషయమేనని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రేణుక, అంగన్వాడి టీచర్లు కుమ్మరి రాధా, అనురాధ, ప్రవీణ, బాలమణి ,మరియు అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ కో కార్యాలయంలో విజిలెన్స్ విభాగం ఆద్వర్యంలో మంగళవారం వినూత్న కార్యక్రమం నిర్వహించారు.



అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

మేం లంచం తీసుకోం.. నిస్వార్ధంగా విధులు నిర్వహిస్తాం అని ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. అవినీతికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా మంగళవారం సూర్యాపేట ఎస్ఈ ఆఫీస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టెక్నికల్ డీఈ గాలి నాయుడు, విజిలెన్స్ సిఐ డి.లింగయ్య మాట్లాడుతూ ఎవరైనా సరే లంచం తీసుకోవడం నేరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మహేందర్, దుర్గాప్రసాద్, ఉపేందర్, మధు, ఎస్ఈ ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ప్రశాంత్ కుటుంబాన్ని పరామర్శించిన



-లి జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, పెండ్లి రఘువీరారెడ్డి

అక్షర విజేత మరిపెడ:-

మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ప్రశాంత్ కుటుంబానికి డాక్టర్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ప్రభుత్వ విప్ ఆదేశానుసారం గా మంగళవారం రాత్రి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, మరిపెడ మండల అధ్యక్షుడు రఘువీరారెడ్డి, వారి చేతుల మీదుగా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది.

ఆర్థిక సహాయం చేసిన వారిలో పెట్రోల్ బంక్ బావ్ సింగ్, ఒక క్వింటా బియ్యం, పెద్దబోయిన వెంకన్న 2500 రూ/- ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు యాదవ్, నరసింహారెడ్డి,గడ్డం జోగి రెడ్డి, జాటోత్ సురేష్, మహేష్, నరేష్, పెట్రోల్ బంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్మన్ గజేంద్ర రెడ్డి ,మార మునుగాల కృష్ణ గౌడ్ భూ దందా అక్రమ రిజిస్ట్రేషన్ లు అగేనా

### 1 ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గార్ల అనుచరులు ఉండవల్లి

అక్షర విజేత గద్వాల్ ప్రతినిధి



అలంపూర్ చౌరస్తాలోని ప్రకృతి నగర్ వెంచర్ లో దాదాపు 70 ఎకరాల వరకు వెంచర్ వేసారు అందులో 7 ఎకరాల 10% ల్యాండ్ ఉన్నట్లేనా డెవలప్మెంట్ లేకుండా మార్టిగెజ్ ఫ్లాట్ రిలీజ్ చేసిన పుల్లూరు పంచాయతీ సెక్రటరీ సస్పెండ్ అయ్యేనా సెక్రటరీపై ఎందుకు చర్యలు లేవు

పిర్యాదు చేసి వారం అయినా పట్టించుకోని కలెక్టర్ గారు ప్రకృతి నగర్ వెంచర్ విషయం పై చర్యలు వద్దని కలెక్టర్ గారికి ఎమ్మెల్సీ ఫోన్ చేసి చెప్పింది నిజమేనా ప్రకృతి నగర్ ఇళ్ళు కొన్న వారు డెవలప్మెంట్ చేయమని అడిగితే ఎమ్మెల్యే ఎమ్మెల్సీ పేర్లు చెప్పి భయపెట్టింది నిజమేనాప్రకృతి నగర్ లోని ఇంటి ఓనర్లు డెవలప్మెంట్ విషయంపై ధర్నా చేయాలను కోవడం నిజమేనా ఇంత జరుగుతున్న. గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడి ఎందుకు విజిట్ చేయడం లేదు ఇప్పటికైనా గౌరవ జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఈ విషయంపై చర్యలు తీసుకునేనా వేచి చూడాలి

# వైద్య సేవల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు: కలెక్టర్

అక్షర విజేత గద్వాల్ ప్రతినిధి



గద్వాల వైద్య సేవల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ హెచ్చరించారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో వైద్యాధికారులతో మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ధరూర్ మండలం ఉప్పేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంభవించిన మాతృ మరణాల పట్ల సంబంధిత వైద్యాధికాలతో సమీక్షించారు. ఉప్పేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంభవించిన మాతృ మరణాల పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తపరిచారు. ఇలాంటి ఘటనలు తిరిగి జరగకుండా జాగ్రత్తలు వహించాలని హెచ్చరించారు. ఉప్పేర వైద్యాధికారికి షోకాస్ నోటీస్ జారీ చేయాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు. మరణాలకు ముఖ్య కారణం రక్తహీనత, రవాణా సదుపాయం లేకపోవడం వల్ల సంభవించినట్లు డాక్టర్లు కలెక్టర్ కు తెలియజేశారు. హైరిస్క్ కేసులను నిర్లక్ష్యం వహించకుండా వెంటనే ఉన్నత ఆసుపత్రికి రెఫర్ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎంబిబిఎస్ డాక్టర్ల కొరత కారణంగా సమస్యలు తలెత్తుతున్నాయని, ఇందుకు అవసరమైన వైద్య అధికారుల నియామకాలు వెంటనే చేపట్టాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశాలు ఇచ్చారు. అత్యవసర సమయాలలో అంబులెన్స్ లు అందుబాటులో ఉండే విధంగా చూడాలని, ఏఎన్ఎంలు, అంగన్వాడీలు గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి సమయానుకూలంగా వైద్య సలహాలతో పాటు మంచి పౌష్టికాహారం అందించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప, ప్రోగ్రాం ఆఫీసర్లు ప్రసన్న రాణి, గైనకాలజిస్ట్ దమయంతి, ప్రైవేటు ఆసుపత్రిలో ఘనకాలజిస్ట్ లు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా దారుల పట్ల అప్రమత్తంగా ఉండాలి





### -పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బాధ్యులు నరసింహారావు.

అక్షర విజేత ఖమ్మం:-

మానవ అక్రమ రవాణా గురించి పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండి కలిసికట్టుగా పనిచేస్తే అక్రమ రవాణాన్ని కట్టడి చేయడం సాధ్యమేనని పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు పిలుపునిచ్చారు స్కోప్ ఆర్ది మా చార్జెస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పల్లిపాడు లో గల స్థానిక కార్తీక్ విద్యాలయం నందు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది నానాటికి పెరిగిపోతుందని , నివారించడానికి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు పోలీసు వ్యవస్థ అక్రమ రవాణాన్ని నిర్మూలించడానికి ఆ నిరంతరం కృషి చేస్తు దని తెలిపారుబాల బాలికలు చదువు మీద దృష్టి పెట్టాలని ఇతర వ్యాపకాలు చెడు అలవాట్లు దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ని కేవలం మంచి పరిజ్ఞానం తెలుసుకోవడానికి మాత్రమే వనియోగించాలని హేతువు పలికారు ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాలను వీలైనంత తక్కువగా వినియోగిస్తూ పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని మంచి పరిజ్ఞానాన్ని అందించేవి పుస్తకాలు మాత్రమేనని తెలిపారు పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు నరసింహారావు మాట్లాడుతూ అక్రమ రవాణా నిర్మూలించడానికి పోలీసు వ్యవస్థలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు అక్రమ రవాణా అనేది ఏ రూపంలోనైనా ఎవరైనా చేయడానికి ఆస్కారం ఉందని తెలిపారు అక్రమ రవాణా ద్వారా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని, అక్రమ రవాణా చేసిన తర్వాత వారిని బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి నెట్టడం , బలవంతపు వెట్టిచాకిరి వ్యవస్థ, అవయవాలను అమ్మడం మరియు మత్తు పదార్థాలు అలవాటు చేసి వాటి రవాణాకి వినియోగించడం లాంటి హీనమైన చర్యలు చేస్తున్నారని అటువంటి వాటన్నిటికీ కూడా అప్రమత్తంగా ఉంటూ అనుమానం వస్తే వెంటనే డైల్ 100 లేదా 1098 లకు తెలిపి సహాయం పొందవచ్చు అన్నారు స్కోప్ ఆర్ది కోఆర్డినేటర్ కే సుజాత మాట్లాడుతూ బాలలు తమకున్న హక్కుల వినియోగించుకుని సమాజానికి మంచి పౌరులుగా ఉపయోగపడే విధంగా తయారు కావాలని కోరారు బాల్య వివాహ హాలు బాల కార్మిక వ్యవస్థ బాలలపై లైంగిక దాడి మరియు బాలల అక్రమ రవాణా అనేవి బాలలపట్ల మహమ్మారిలా తయారయ్యాయని వీటన్నిటిని రూపుమాపి బాలల యొక్క భవిష్యత్తుని బంగారమయం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్ది కోఆర్డినేటర్ కే సుజాత కళాశాల ప్రిన్సిపల్ మాధవరెడ్డి, పాఠశాల ఇంచార్జ్ రామారావు కానిస్టేబుల్ బాలాజీ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖలీల్ ఖాన్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పత్తి కొనుగొళ్లల్లో దళారులు


# రైతుకు మోసం చేస్తే చర్యలు తప్పవు...





### -రైతు సీసీఐ కొనుగోలు కేంద్రంలో పత్తి విక్రయించాలి
### -దళారులను నమ్మి మోసపోవద్దు
### -తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

అక్షరా విజేత, తాండూరు



వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం యాలాల మండల పరిధిలోని అగ్గనూర్ లో గల మారుతి కాటన్ ఇండస్ట్రీస్ లో మంగళవారం సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా పత్తి విక్రయాలలో దళారులను నమ్మి మోసపోవద్దని సూచిస్తూపత్తి రైతులకు మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిందన్నారు.పత్తి రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే నిబంధనలు పాటించి పత్తిని విక్రయించాలన్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, డైరెక్టర్లు, సీసీఐ యాజమాన్యం,కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఫెల్డా టవర్‌కి భారత ప్రతినిధి బృందం గౌరవప్రదమైన సందర్శన సెషన్








## -ఫెడరల్ ల్యాండ్ డెవలప్మెంట్ అథారిటీ,( ఎఫ్ ఈ ఎల్ డి ఎ )మలేషియా.

అక్షర విజేత ఖమ్మం :

ఫెలడా కి భారతీయ ప్రతినిధి బృందం యొక్క మర్యాదపూర్వక పర్యటన యొక్క సెషన్‌ను వైబిహెచ్ జి ఘనంగా స్వాగతించింది. ఈ ఉదయం మెనారా ఫెల్డాలో డాటో్శ్రీ అహ్మద్ షబేరీ చీక్ ఫెల్డా ఛైర్మన్. ప్రతినిధి బృందానికి తుమ్మల నాగేశ్వరరావు గౌరవనీయులైన వ్యవసాయ %ు% అనుబంధ రంగాల శాఖ మంత్రి, తలగాన వివిధ రంగాలకు చెందిన 12 మంది ప్రత్యేకించి ఆయిల్ పామ్ పరిశ్రమ. సందర్శన యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఆయిల్ పామ్ పరిశ్రమ దిశకు సంబంధించిన ద్వైపాక్షిక భాగస్వామ్యం అలాగే భవిష్యత్తులో ఫెలడా తో జత చేయగలిగే సహకార స్థలం.2024లో మలేషియా-భారత్ పామ్ ఎగుమతులు పామాయిల్ ఎగుమతుల విలువలో వృద్ధిని చూపుతున్నాయి, భారతదేశం ప్రధాన మార్కెట్‌గా మిగిలిపోయింది. భారతదేశానికి మలేషియా యొక్క పామాయిల్ ఎగుమతులు ఈ సంవత్సరం జూలైలో రెమ్ 1 బిలియన్ల విలువను చేరుకున్నాయి, ఇది గత సంవత్సరంతో పోలిస్తే దాదాపు 36.4% పెరిగింది. మొత్తంమీద, మలేషియా పామ్ ఉత్పత్తుల ఎగుమతి విలువ ఈ సంవత్సరం 4.3% పెరుగుతుందని అంచనా వేయబడింది, మొత్తం మొత్తం రెమ్ 110 బిలియన్లకు చేరుకుంటుంది, దీనికి భారతదేశం, చైనా మరియు యూరోపియన్ యూనియన్ (ఇ యూ ) దేశాల నుండి బలమైన డిమాండ్ మద్దతు ఉంది.మొత్తంమీద, 2024లో మలేషియా యొక్క పామాయిల్ పరిశ్రమ ప్రపంచ ఆర్థిక మరియు విధాన అనిశ్చితి మధ్య పోటీగా ఉంది, ఈ కీలక దేశాల నుండి స్థిరమైన డిమాండ్‌కు ధన్యవాదాలు.

### డిస్మిస్ ను వెంటనే ఎత్తివేయాలి

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల సమస్యలు పరిష్కరించాలి

## - తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి ఇప్పటికే డిస్మిస్ చేసిన 10 (పదిమంది) కానిస్టేబుల్ ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి ప్రభుత్వం డిస్మిస్ ని ఎత్తివేయాలి అని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మొన్న 37 మందిని సస్పెండ్ చేశారు. ఆ సస్పెన్షన్ ఎత్తివేయాలి. పదిమందిని,( 10 మందిని డిస్మిస్ చేశారు) శాశ్వతంగా ఉద్యోగంలో తొలగించారు. వారి డిస్మిస్ వెంటనే ఎత్తివేయాలి. పోలీసు ఉద్యోగంలోవెట్టిచాకిరికి పనులు చేపియొద్దని

తమ సమస్యలు పరిష్కరించాలని, ఒకే రాష్ట్రం ఒకే పోలీస్ విధానం అమలు చేయాలని కోరిన పోలీసు కుటుంబాలను, కర్కశంగా అరెస్టు చేసి డిస్మిస్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.ఎన్నికల సమయంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు




పోలీసుల బాధలు తెలుసు అని, ఊదరగొట్టి అధికారంలోకి వచ్చి ఇప్పుడు పోలీసులను డిస్మిస్ చేయడాన్ని తెలంగాణ సభ్య సమాజం తీవ్రంగా ఖండిస్తుంది. సాధారణంగా పోలీసు కుటుంబాలన్నీ బహుజన కుటుంబాలే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుజన కుటుంబాలు అంటే చిన్న చూపా..??? తక్షణమే పోలీసులను విధుల్లోకి తీసుకొని, ఒకే రాష్ట్రం ఒకే పోలీసు విధానాన్ని అమలు చేయాలని పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## వెంకటాపురం వాజేడు మండలాల ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమావేశం



### -నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

అక్షర విజేత :వెంకటాపురం నూగూరు ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమావేశం మంగళవారం వెంకటాపురంలోని ప్రభుత్వ అతిథి గృహంలో నిర్వహించారు.అక్రిడేటడ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సమావేశం లో పాల్గొన్నారు. ఈ సమావేశంలో విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న,సమస్యలను , ఇబ్బందులను కూలంకషంగా చర్చించుకున్నారు. అలాగే భవిష్యత్తులో ప్రభుత్వ పరంగా జర్నలిస్టులకు కల్పించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా సమిష్టిగా కలిసి కట్టుగా కృషి చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించారు. అలాగే ముఖ్యమైన క్రైమ్, మరియు రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు,మీడీయా సమావేశాలు పరస్పరం సహకారంతో, వారి, వారి గౌరవ సంస్థలకు న్యూస్ పంపిచ్చు కునే విధంగా కుటుంబాలుగా కలిసి మెలిసి పని చేయాలని సమావేశం తీర్మానించింది. ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు తో, పాటు నూతన అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని, నూతన ప్రభుత్వం జర్నలిస్టు లకు ఇచ్చే రాయితీలు ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు కు కూడా కల్పించాలని సమావేశంలో తీర్మానించారు. అనంతరం వెంకటాపురం వాజేడు మండలాల ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని సమావేశం హర్షధ్వానాలమద్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బేతంచెర్ల అశోక్ (ఎన్టీవీ) కార్యదర్శిగా అనుముల కృష్ణ (హెచ్.ఎం.టీవీ) లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సమావేశం తీర్మానించింది

కార్యవర్గ సభ్యులుగా కె.సంతోష్ కుమార్ , జి. అశోక్ , పి.సాఇ , సమ్మయ్య, సాంబశివరావు, మహేష్ , అనిల్, రవి సత్యసాయి, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 3న మహా సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం.



### -ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు తులసిగారి రవీందర్.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

హైదరాబాదులోని ఆదిభట్లలో నవంబర్ 3న తలపెట్టిన ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళన మొదటి ప్లీనరీని విజయవంతం చేద్దామని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు తులసిగారి రవీందర్ అన్నారు. మంగళవారం ఆయన రంగారెడ్డిలో కార్యకర్తల మహా సమ్మేళనం డీఎస్పీ ప్లీనరీ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ అగ్రవర్ణ భూస్వామ్య రాజకీయ వ్యవస్థపై యుద్ధం చేయడానికి ఆత్మగౌరవం, అధికారం కోసం ధర్మసమాజ్ పార్టీని డాక్టర్ విశారదన్ మహరాజ్ స్థాపించడం జరిగిందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ శ్రామిక ప్రజల రక్తంతో తడిసిన ఈ తెలంగాణ భూమిని ఆ ప్రజలే పరిపాలించాలని అందుకే ధర్మ సమాజ్ పార్టీ రాజకీయ యుద్ధం చేస్తుందన్నారు. వేల సంవత్సరాలుగా అణగారిన వర్గాల ప్రజల్ని ఏ విధంగా వాడుకొని పీడించారో మళ్ళీ భారత రాజ్యాంగం వచ్చాక కూడా అదే దోపిడీ జరుగుతుందని ఆరోపించారు. ఈ అగ్రవర్ణ పాలక వర్గాల దోపిడిని ధ్వంసం చేసి ఈ అగ్రకుల రాజకీయాల పార్టీలపై నిరంతరం పోరాటం చేయాల్సిందేనని అందుకు తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు సిద్ధం కావాలని కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, పేదల రాజ్యాన్ని నిర్మించడానికి పార్టీ నిర్మాణం సమీక్ష భవిష్యత్ కార్యాచరణ కోసం ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహాసమ్మేళనాన్ని హైదరాబాదులోని ఆదిభట్ల కె.బి.ఆర్ కాన్షిరాం ప్రాంగణంలో నవంబర్ 3న నిర్వహిస్తున్న మహా సమ్మేళనానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ అమరేందర్, జిల్లా కో- కన్వీనర్ నాగార్జున, పి.శేఖర్, జిల్లా నాయకులు భవాని శేఖర్, గజ్జల భాస్కర్, జోగు శ్రీకాంత్, ప్రదీప్, లింగస్వామి, మహిపాల్, రంజిత్, శ్రావణ్, భరత్, వంశీ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ పెద్ద చెరువులో చేప పిల్లలు పంపిణీ



అక్షర విజేత నారాయణపేట/మరికల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య సహకార సంఘం సంక్షేమానికి, కార్మికులకు అండగా ఉంటుందని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.సూర్యమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మరికల్ మండల కేంద్రంలో మరికల్ పెద్ద చెరువులో మరికల్ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కానుగంటి నారాయణ ఆధ్వర్యంలో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎస్.సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ మరికల్ పెద్ద చెరువులో 40 వేల చేప పిల్లలను వదలడం జరిగిందని అన్నారు. మత్స్య సహకార సంఘం సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపల టెండర్లకు రెండుసార్లు ఇవ్వడం జరిగిందని కానీ ఎవరు ముందుకు రాకపోగా చివరగా ఇద్దరు మాత్రమే టెండర్ కు వచ్చారని అందువల్ల కొంత ఆలస్యంగా చేపలు రావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సంక్షేమ అధికారి సయ్యద్ అతికుర్ రహెమాన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బెలగంది వీరన్న, బీఆర్ఎస్ నాయకులు వీర బసంత్, మరికల్ పట్టణ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కానుగంటినారాయణ, మత్స్య సహకార సంఘం నాయకులు బొంబాయి కొండన్న పెంటమీదినరసింహులు, రఘు, పి.రామకృష్ణ, జంగిడి ఆంజనేయులు, సురిటిచంద్రశేఖర్, హచ్ శీను, టైసన్ రఘు, హన్మంత్, కుర్మన్న, రాజు, మొగలయ్య, కాంగ్రెస్ నాయకులు హరీష్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే కాంతారావు





అక్షరవిజేత,జుక్కల్ :

కామారెడ్డి జిల్లా వడ్డేపల్లి చెరువు ముందు తాండ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జుక్కల్ నియోజకవర్గం లో పలువురు పేదలకు ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు ఈరోజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు.సుమారు ఒక్క 165,మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రజా సంక్షేమదయంగా ప్రజలు ఆరోగ్యంగా పట్ల ప్రత్యేక శ్రద్ధతో ప్రజా ప్రభుత్వం అని పనిచేస్తుందని అన్నారు ఉమ్మడి మండలాల అధ్యక్షులు మల్లికార్జున్,రవీందర్ రెడ్డి ప్రజా పండరి, పిట్లం మండల అధ్యక్షుడు హనుమాన్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హైదరాబాద్ లోఇంటి వద్దకే ఆర్టీసీ లాజిస్టిక్ సేవలు

### - కార్గో లాజిస్టిక్స్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రామారావు

అక్షర విజేత
కోరుట్ల ప్రతినిధి




జగిత్యాల జిల్లా కేంద్రంలోని జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ఇంకా పలు కార్గో లాజిస్టిక్స్ కేంద్రాల నుండి హెూమ్ డెలివరీ బుకింగ్ చేసుకున్న పార్సల్ లను ఇక నుండి హైదరాబాదులో ఇంటి వద్దకే చేర్చనున్నట్లు కరీంనగర్ రీజియన్ కార్గోలాజిస్టిక్స్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రామారావు ఒక ప్రకటనలో తెలిపినారు. హైదరాబాదులో 31 ప్రాంతాలలో ఈ హెూమ్ డెలివరీ అవకాశాన్ని కల్పించడం జరిగింది. పార్సిల్ లను బుకింగ్ చేసుకునే కస్టమర్లు తప్పనిసరిగా పూర్తి చిరునామాతో పాటు పిన్ కోడ్ నెంబర్లు బుకింగ్ కేంద్రాల వద్ద తెలియజేయాలి.మీరు బుకింగ్ చేసుకున్న పార్సెలను వేగంగా భద్రంగా చేరవేయబడునని ఇట్టి అవకాశాన్ని జగిత్యాల జిల్లా పరిధిలోని ప్రజలు వినియోగించుకోవాలని తెలపడం జరిగింది అలాగే మరిన్ని వివరాలకై డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు జగిత్యాల- సురేష్ 7780250439 కోరుట్ల - రమేష్ 9154298572 మెట్ పల్లి - ఉపేందర్ - 9154298574 లను సంప్రదించగలరని తెలిపినారు.

## తెలంగాణ యంటి నార్కోటిక్ బ్యూరో

# పోస్టర్ నీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి...



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:

శంకరంపేట మండల పరిధిలోని చీలపల్లి గ్రామంలో ఈరోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ యంటి నార్కోటిక్ బ్యూరో పోస్టర్ నీ ఆవిష్కరించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి రోజు నుండి డ్రగ్స్ అనే పదం కూడా తెలంగాణలో వినపడకుండా చేయాలనేదే కాంగ్రెస్ పార్టీ మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య ఉద్దేశం యువకులు ఈ మధ్య పెద్ద ఎత్తున డ్రగ్స్ కు మరియు గంజాయి మరియు మద్యానికి అలవాటు పడి బానిసలుగా మారి వారి ఆరోగ్యం మరియు వారి కుటుంబాలను చివరికి వారి జీవితాలను కూడా కోల్పోతున్నారు కావున ప్రతి ఒక్కరు డ్రగ్స్ కు కానీ గంజాయి కానీ దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరికి తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మధుసూదన్, నారాగౌడ్, సంగమేశ్వర సెట్, పెరుమాళ్ గౌడ్, లక్ష్మయ్య,సత్య నారాయణ, విఠల్, నర్సింలు దేవేందర్, రవీందర్, కుంట రాములు.అంజి రెడ్డి.దమ్మ సాయిలు, శ్రీశైలం అనంతరావు,మాజీ సర్పంచ్ లు, దేవేందర్,రాజు నాయక్ మాజీ ఎంపీటీసీ,దండు మల్లేష్,సాయిలు,జనార్దన్,రోమాల సాయిలు,మహేష్ గౌడ్ తదితర మండల గ్రామ,నాయకులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి...



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:

శంకరంపేట్ మండల పరిధిలోని చిలపల్లి గ్రామం లోని ఈరోజు ఐకెపి కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల శ్రేయస్సే మ ప్రభుత్వ ధ్యేయం, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం విషయం లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు అది ఆదేశించడం జరిగింది, రైతు పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గతం లో క్వింటాలుకు ఐదు నుంచి ఆరు కిలోల కడతాను తీసేవారు కానీ ఇప్పుడు మా ప్రభుత్వం వచ్చినప్పటినుండి క్వింటాలుకు కేవలం సంచితో సహా ఒక కిలో కడత మాత్రమే తీయాలని ప్రభుత్వం ఆదేశించడం జరిగింది, రైతులకు అన్ని విధాలుగా మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారుఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,మధుసూధన్, నారాగౌడ్, సంగమేశ్వర సెట్, పెరుమాళ్ గౌడ్, లక్ష్మయ్య,సత్య నారాయణ, విఠల్, నర్సింలు దేవేందర్ రవీందర్ కుంట రాములు.అంజి రెడ్డి.దమ్మ సాయిలు, శ్రీశైలం అనంతరావు,మాజీ సర్పంచ్ లు, దేవేందర్,రాజు నాయక్ మాజీ ఎంపీటీసీ,దండు మల్లేష్,సాయిలు,జనార్దన్,రోమాల సాయిలు,మహేష్ గౌడ్ తదితర మండల గ్రామ,నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ యువ నాయకుడు కోడూరు మణికంఠ గుండె పోటు తో మృతి



- పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రం 42వ వార్డు కు చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు కోడూరు మణికంఠ (24) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. పార్టీలకు అతీతంగా అందరితో కలివిడిగా ఉండే మణికంఠ మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని కాంగ్రెస్ నాయకులు కన్నీరు మున్నీరయ్యారు. రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి రాజా, వార్డు కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, షపి ఉల్లా,సీనియర్ నాయకులు డా. రామూర్తి, నేరెళ్ల మధు,కాంగ్రెస్ నాయకులు భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# చండూర్ ఇన్చార్జి ఆర్డీఓగా శ్రీదేవి



చండూరు

చండూర్ ఇన్చార్జి ఆర్డీవోగా వి. శ్రీదేవి. మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ ప్రత్యేక భూ పరిపాలన కలెక్టర్ వద్ద పనిచేస్తున్న వి.శ్రీదేవి ని చండూర్ ఇంచార్జ్ ఆర్డీవో గా మంగళవారం నియమించారు. ఇక్కడ పని చేసిన డి సుబ్రహ్మణ్యం వనపర్తి ఆర్డీవోగా బదిలీ పై వెళ్లారు.

## రాందాస్ పల్లిలో 15లక్షతో

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని రాందాస్ పల్లి 3వ వార్డులో బస్ స్టాప్ నుండి అంగన్వాడి వరకు 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కామాండ్ల యాదగిరి, 3వ వార్డు కౌన్సిలర్ కంతి సంధ్య దయాకర్, స్థానిక నాయకులు బత్తుల వీరారెడ్డి, వడల రాజు, శ్రీశైలం, డిఈ స్వరన్ కుమార్, వార్డు ఆఫీసర్లు, స్థానిక పెద్దలు, కాలనీవాసులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేగం కన్నా ప్రాణం మిన్న: ఏఎస్ఐ



అశ్వారావుపేటవేగం కన్నా ప్రాణం ఎంతో మిన్న అని,మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరం అని ఏఎస్ఐ సుబ్బారావు అన్నారు. సైబర్ క్రైం,డ్రంక్ అండ్ డ్రైవ్ పై యువకులకు మంగళవారం ఆయన అవగాహన కల్పించారు.పిల్లలు పై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని,మద్యం సేవించి వాహనం నడుపుతూ ఒకరు ప్రమాదానికి కారణం అయితే ఏమీ తెలియని అమాయకులు ఆ ప్రమాద బాధితులు అవుతారని,అనేక కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీ లు మూడ్ రామారావు,పి.సుబ్బారావు,హెూమ్ గార్డ్ రమణ పాల్గొన్నారు.

## ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ను సన్మానించిన సుతారి రాజేందర్

అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి



తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ను మంగళవారం కోరుట్ల లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఈమధ్యనే తను జాతీయ సేవరత్న అవార్డు పొందిన సందర్భంగా సన్మానించినట్లు మరియు వచ్చే నెల 8న జగిత్యాలలో జరగనున్న తన సోదరుని వివాహానికి రావల్సిందిగ ఆహ్వానించినట్లు కోరుట్ల నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం, ప్రజాసంఘాల జేఏసీ కో ఆర్డినేటర్ డా. సుతారి రాజేందర్ తెలిపారు. కలిసిన వారిలో నాయకులు లోకిని రాము,రాజేష్ లు వున్నారు.

## కోరుట్ల డిపోలో ఆదర్శ ఉద్యోగులకు ప్రగతి చక్రం పురస్కారాలు అందజేత

అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి




కోరుట్ల డిపో గ్యారేజ్ లో అత్యధిక ప్రతిభ కనబరిచిన కండక్టర్లు, డ్రైవర్లు,మెకానిక్ లకు ప్రగతి చక్రం పురస్కారాలను మరియు క్యాష్ అవార్డులను డిపో మేనేజర్ మనోహర్ అందజేసినారు. ఈ అవార్డు గ్రహీతలను ఆదర్శంగా తీసుకొని మిగతా ఉద్యోగులు కూడా తమదైన శైలిలో అత్యధిక ప్రతిభ కనబరిచి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆఫీస్ సూపర్డెంట్ గంగారం , ఫైనాన్షియల్ డిప్యూటీ సూపర్డెంట్ బాబు , ట్రాఫిక్ సూపర్డెంట్ వర్జిలాల్, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్ ఖాన్ , సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ శేఖర్, మరియు ట్రాఫిక్ మరియు గ్యారేజ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# సాగు మైదానం..



అశ్వారావుపేట

క్రీడా మైదానం అంటే చదునైన నేల, ఆటలు ఆడుకోవడానికి వీలైన ఆహ్లాద వాతావరణంలో ఉండే స్థలం. కానీ గత ప్రభుత్వంలో అధికారులు క్రీడా మైదానాలు కు అర్థం మార్చేసారు.ప్రస్తుతం అవి సాగు మైదానాలు,అటవీ మైదానాలు,బంజరు మైదానాలు దర్శనం ఇస్తున్నాయి. గత ప్రభుత్వం గ్రామీణ యువత చెడు మార్గం పడకుండా క్రీడల్లో ప్రోత్సహించి రాణింప చేయాలనే సదుద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది,నిధులు కేటాయించింది.ఇదంతా మంచిగానే ఉన్నప్పటికీ స్థలాలు ఎంపిక మాత్రం అధికారులు ఎక్కడ ప్రభుత్వ స్థలాలు ఉంటే అక్కడ క్రీడా మైదానం స్థలం కేటాయించడంతో ఈ చిత్రంలో చూసిన విధంగా వ్యవసాయ క్షేత్రాలు,అటవీ ప్రదేశాలు,రాళ్ళ నేలలో ప్రస్తుతం ఇలా దర్శనం ఇస్తున్నాయి.లక్ష్యం మంచిదే అయినా ఆచరణలో అది ఇలా నీరుగారిపోయింది.